## విలేకరులు కావలెను

ప్రతి క్షణం ప్రజల పక్షం నిలబడే
చట్టం మీ చుట్టం దినపత్రికకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని జిల్లాల
వ్యాప్తంగా విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
9581419999



# చట్టం మీ చుట్టం
జాతీయ తెలుగు దిన పత్రిక

సంపుటి : 14 • సంచిక : 157 Simultaneously Published from Kurnool AP & TS, Bengaluru, Mumbai, Chennai, Kerala, Patna, Kolkata & Delhi శుక్రవారం 26 సెప్టెంబర్ 2025 • పేజీలు : 4 • వెల 2/-


## అసెంబ్లీలో బాలకృష్ణ సంచలన వ్యాఖ్యలు

**ఆ సకో గాడిని అంటూ...మాజీ సిఎంపై నోటిదురుసు**



**అమరావతి,సెప్టెంబర్25** : గత ప్రభుత్వ హయాంలో జగన్‌ను సినీ ప్రముఖులు కలిసిన అంశంపై ఏపీ అంసెబ్లీలో మాటల యుద్ధం జరిగింది. కామినేని శ్రీనివాస్ బాలయ్యల మధ్య మాటల యుద్ధం చోటు-చేసుకుంది. లా అండ్ ఆర్డర్‌పై మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ.. అపట్లో జగన్ ఇంటికి కొంత మంది సినీ ప్రముఖులు వచ్చారు. అప్పుడు జగన్ అపాయింట్‌మెంట్ ఇవ్వట్లేదని.. సినీ ఆటోగ్రఫీ మంత్రిగా ఉన్న పేర్ని నాని కలిసి చెప్పారు. నేను ఇంత మందిని తీసుకొస్తే ఆయన ఎందుకు రావడం లేదని చిరంజీవి చాలా గట్టిగా అడిగిన తరువాత జగన్ అపాయింట్‌మెంట్ ఇచ్చారని కామినేని చెప్పారు. అంటే చిరంజీవి హాల్‌లో కూర్చుని గట్టిగా మాట్లాడిన

మిగతా 2వ పేజీలో..

## శ్రీశైలం,సాగర్‌లకు పెరుగుతున్న పర్యాటకులు

- పూర్తిస్థాయికి రెండు జలాశయాలు
- ఆయకట్టు రైతుల్లో ఆనందం

నాగార్జునసాగర్,సెప్టెంబర్25**చట్టం న్యూస్ :** నాగార్జునసాగర్‌కు ఇన్‌ఫ్లో కొనసాగుతుండగా ప్రాజెక్టు నిండుకుండలా దర్శనిమిస్తోంది. చాలాకాలం తరవాత మళ్లీ జలకళ సంతరించడంతో పర్యాటకుల రాక పెరిగింది. పూర్తిస్థాయి నీటిమట్టం చేరుకోవడంతో జలకళ సంతరించుకుంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 590 అడుగులలు కాగా 587 అడుగుల వద్ద నిలకడగా ఉండేలా చూస్తున్నారు. దీంతో నిండుకుండ ను తలపిస్తోంది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు దాదాపు పూర్తిస్థాయిలో నిండడంతో తిలకించేందుకు పర్యాటకులు పోటెత్తుతున్నారు. శ్రీశైలం జలాశయం కూడా నిండుకుండలా మారింది. ఎగువన వర్షాలతో మరింతగా వరదవచ్చి చేరుతోంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థులు, ఉద్యోగులు, విదేశీయులు నందికొండకు తరలిరావడంతో లాంచీ స్టేషన్, బుద్ధవనం, నాగార్జునకొండ పరిసర ప్రాంతాలు పర్యాటకులతో కిటకిట లాడాయి. చాలా మంది పర్యాటకులు నాగార్జునకొండకు వెళ్లేందుకు ఆసక్తి కనబర్చగా అందుకు అనుగుణంగా

మిగతా 2వ పేజీలో..



## ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి

**కాత్యాయినీగా దర్శనమిచ్చిన అమ్మవారు**

**విజయవాడ,సెప్టెంబర్25 చట్టం న్యూస్** : దేవీ మహాత్మ్యంలో దుర్గామాత తొమ్మిది రూపాలలో ఒక రూపం కాత్యాయనీ దేవి. పురాణాల ప్రకారం ఈ అవతారం మహర్షి కాత్యాయనుడు చేసిన దీర్ఘ తపస్సు ఫలితంగా ప్రత్యక్షమైంది. అశుభశక్తుల వినాశనం, సత్యధర్మాల స్థాపన కోసం శక్తి స్వరూపిణి కాత్యాయనీ అవతరించింది.మహిషాసురుడు అనే రాక్షసుడు లోకాలను జయించి, దేవతలను తరిమికొట్టాడు. బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు అతని మీద యుద్ధం చేయలేకపోయారు. అప్పుడు వారి శక్తులన్నిటినీ సమన్వయించి కాంతిరూపిణిగా కాత్యాయనీని సృష్టించారు. మహర్షి

మిగతా 2వ పేజీలో..



## దేశ రక్షణ రంగాన్ని మరింత బలోపేతం చేస్తాం : ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ, సెప్టెంబర్25 చట్టం న్యూస్** : ఉత్తర్ ప్రదేశ్‌లో భారత రక్షణరంగ ఉత్పత్తుల్ని మరింత బలోపేతం చేస్తూ రైఫిల్స్ తయారీ త్వరలో ప్రారంభం కానుందని ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. గురువారం ఉత్తర్ ప్రదేశ్ లోని నోయిడాలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శన సందర్భంగా మాట్లాడిన మోదీ.. భారత సైన్యం స్వయం సమృద్ధి (ఆత్మనిర్భర్) లక్ష్యంతో విదేశీ ఉత్పత్తులపై ఆధారపడటాన్ని తగ్గించాలని కోరుకుంటున్నట్టు చెప్పారు. 'మన సైన్యం స్వయం సమృద్ధిని సాధించాలని, విదేశీ మూలాలపై ఆధారపడటాన్ని తగ్గించాలని ఆశిస్తోంది. ఈ లక్ష్యానికి, భారతదేశంలో బలమైన రక్షణ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి మేము కట్టుబడి ఉన్నాం. ప్రతి ఉత్పత్తి 'మేడ్ ఇన్ ఇండియా'గా ఉండాలని నొక్కి చెబుతున్నాం. దీనికి మద్దతుగా, ఉత్తర్ ప్రదేశ్ కీలకపాత్ర పోషిస్తోంది. రష్యా సహాయంతో ఏర్పాటు చేసిన ఫ్యాక్టరీలో రైఫిల్స్ తయారీ త్వరలో ప్రారంభం కానుంది' అని పీఎం మోదీ చెప్పారు. ఉత్తర్ ప్రదేశ్‌లో డిఫెన్స్ కారిడార్ అభివృద్ధి చేస్తున్నామని.. ఇక్కడ బ్రహ్మోస్ మిస్సైళ్లు, ఇతర ఆయుధ వ్యవస్థల తయారీ ఇప్పటికే జరుగుతోందని మోదీ చెప్పారు. ఇందులో భాగంగానే, 'అల్టిమేట్ సోర్సింగ్ బిగిన్స్ హియర్' అనే థీమ్‌తో సెప్టెంబర్ 25 నుంచి 29 వరకు ఈ ప్రదర్శన జరుగుతుందని తెలిపారు. ఇది ఆవిష్కరణ, సమైక్యత, అంతర్జాతీయీకరణపై దృష్టిపెడుతూ.. విదేశీ కొనుగోలుదారులు, దేశీయ కొనుగోలుదారులను ఆకర్షిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని వైవిధ్యమైన, ఆధునిక పరిశ్రమలు, కొత్త ఆర్థికవ్యవస్థలను సృష్టించబోతున్నాయని మోదీ అన్నారు. ఈ అభివృద్ధి భారత రక్షణ రంగంలో స్వదేశీ తత్వాన్ని బలపరుస్తూ, ఉత్తర్ ప్రదేశ్‌ను డిఫెన్స్ హబ్‌గా మార్చనుందని ప్రధాని చెప్పారు. దేశ ఆర్థిక, రక్షణ లక్ష్యాలకు ఇది మరో మైలురాయిగా మోదీ అభివర్ణించారు.

## మెగా డిఎస్సీని

# సాధించి చూపాం

- ఇక ఏటా డిఎస్సీ నిర్వహిస్తాం
- అభ్యర్థులకు నియామక పత్రాలు అందించిన బాబు

**అమరావతి,సెప్టెంబర్25 చట్టం న్యూస్ :** మెగా డీఎస్సీ సాధ్యమా అన్నారు.. మెగా డీఎస్సీని సూపర్ హిట్ చేసి చూపించామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. వెలగపూడిలోని సచివాలయం సమీపంలో ఏర్పాటు- చేసిన వేదికపై 15,941 మంది మెగా డీఎస్సీ విజేతలకు నియామక పత్రాల పంపిణీ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. 150 రోజుల్లోనే డీఎస్సీ పూర్తి చేసిన.. విద్యాశాఖ మంత్రి లోకేశ్‌ను అభినందించారు. ఈ రాష్ట్రంలో పేదరికంలేని సమాజం రావాలి.. అది విద్య ద్వారానే సాధ్యమవుతుంది. అందులో టీచర్లదే కీలక పాత్ర. పిల్లల భవిష్యత్తు మారుస్తారనే టీచర్లను ఎక్కువగా గౌరవిస్తాను. నేను రాజకీయాల్లోకి రావడానికి ఎకనమిక్స్ ప్రొఫెసర్ డీఎల్ నారాయణ ప్రోత్సహించారు. యూనివర్సిటీ క్యాంపస్ నుంచే ఎమ్మెల్యేగా పోటీ- చేశా. ఎమ్మెల్యేగా ఎన్నికైనరెండేళ్లకే మంత్రి అయ్యాను. మనల్ని ప్రోత్సహించే వారుంటే ఆకాశమే హద్దుగా ఉంటుంది. పిల్లల్లో నైపుణ్యాలను ఉపాధ్యాయులే గుర్తించాలి. ప్రపంచ మార్పుల మేరకు ఏపీ యువత విద్య అభ్యసించాలి. పిల్లల మనోభావాల మేరకు చెబితే మంచి ఫలితాలు వస్తాయని చంద్రబాబు అన్నారు. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు



డీఎస్సీలో టీ-చర్లుగా ఎంపి-కై-న 15,941 అభ్యర్థులకు నియమాక పత్రాలను అందజేశారు. కొద్దిసేపు టిచర్లతో ముచ్చటించి వారు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. అనంతరం సభను ఉద్దేశించి చంద్రబాబు ప్రసగించారు. ఇకపై ప్రతిఏటా డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తామని నిరుద్యోగులకు శభవార్త చెప్పారు. ఏపీలో చేతకాని పక్షం ఉందని కీలక వ్యాఖ్యలు చేశారు. మంచి చేయదు.. మంచి జరుగుతుంటే ఓర్వలేదని ఆరోపించారు. గతంలో పోస్టింగుల కోసం పైరవీలు చేసే పరిస్థితిని గుర్తు చేశారు. కానీ టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రతిభ ఆధారంగానే పోస్టింగులు వచ్చాయని చెప్పారు. వైసీపీ హయాంలో ఇంగ్లీష్ మీడియం పేరుతో

మిగతా 2వ పేజీలో..

## ఉల్లి ధరలతో కర్నూలు రైతు దిగాలు

**సాగు పెరిగినా..దక్కని గిట్టుబాటు ధరలు**



**కర్నూలు,సెప్టెంబర్25 చట్టం న్యూస్** : రాష్ట్రంలో ఉల్లి ఘాటు క్రమంగా పెరగాల్సిన ప్రస్తుత సీజన్‌లో రైతులు దిగాలు పడ్డారు. ధరలతో సామాన్యులు బెంబేలెత్తుతున్నా, రైతులకు మాత్రం గిట్టుబాటు కావడం లేదు. 1200కు క్వింటా అని ప్రభుత్వం చెప్పినా ఆ ధరలు కూడా రావడం లేదంటున్నారు. గత కొన్ని రోజులుగా ధరలు పతనం అవుతున్నాయి. ఇటీవల 25 రూపాయలు ఉన్న ధరలు ఏకంగా పడిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇటీవలి వర్షాల కారణంగా ఉల్లి సరఫరా ఆగిపోయిందని అంటున్నారు. గతేడాదితో పోలిస్తే మార్కెట్‌లకు 4-5 వేల క్వింటాళ్ల మేర సరఫరా తగ్గిపోయింది. అయినా రైతులకు మాత్రం ధరలు దక్కడం లేదు. దీంతో హోల్‌సేల్

మిగతా 2వ పేజీలో..

## నా బొందిలో ప్రాణమున్నంత వరకు అభివృద్ధి చేస్తా : స్టాలిన్



**చెన్నై, సెప్టెంబర్25 చట్టం న్యూస్** : తన బొందిలో ప్రాణమున్నంతవరకూ రాష్ట్రాభివృద్ధి కోసం పాటుపడుతూనే ఉంటానని ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి, తన తండ్రి దివంగత నేత కరుణానిధిని ఆదర్శంగా తీసుకుని శ్రమించడమే కాకుండా, అందరికీ అన్ని సదుపాయాలు కల్పించడమే ధ్యేయంగా నిర్విరామంగా కృషి చేస్తానన్నారు. గురువారం ఉదయం తన నియోజకవర్గం కొళత్తూరులో ప్రభుత్వం తరఫున ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. పెరంబూరు పేపర్‌మిల్స్ రోడ్డులో రూ.8.20 కోట్లతో మురసొలి మారన్ ఉద్యానవనం పునర్నిర్మాణ పనులకు, కార్పొరేషన్ ఆధ్వర్యంలో రూ.13.95 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కొళత్తూరు నియోజకవర్గంలో కార్పొరేషన్ ఆధ్వర్యంలో రూ.8.65 కోట్లతో నిర్మించిన రెండు పాఠశాల భవనాలు, పునర్నించిన ఫుట్‌బాల్ మైదానాన్ని ఆయన ప్రారంభించారు. ఆ తర్వాత జవహర్‌నగర్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వివిధ సంక్షేమ పథకాల కింద లబ్ధిదారులకు సహాయాలు అందజేశారు. చివరగా పెరియార్ నగర్ క్రీడామైదానంలో అనితా అఛీవర్స్ అకాడమీలో శిక్షణ పూర్తి చేసుకున్న 126 మంది విద్యార్థినీ విద్యార్థులకు ల్యాప్‌టాపలు,

మిగతా 2వ పేజీలో..

## మద్యం దుకాణాల కేటాయింపు షెడ్యూల్ ఖరారు

**హైదరాబాద్, సెప్టెంబర్25 చట్టం న్యూస్** : మద్యం దుకాణాల కేటాయింపు, షెడ్యూల్‌కు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 2,620 మద్యం దుకాణాలకు శుక్రవారం నుంచి అక్టోబర్ 18వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు మార్గదర్శకాల్లో ప్రభుత్వం



మిగతా 2వ పేజీలో..

## ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన నాగార్జున



**హైదరాబాద్, సెప్టెంబర్25 చట్టం న్యూస్** : దేశ రాజధాని ఢిల్లీ హైకోర్టును టాలీవుడ్ ప్రముఖ నటుడు, హీరో అక్కినేని నాగార్జున ఆశ్రయించారు. తన అనుమతి లేకుండా.. తన ఫోటోతోపాటు తన పేరును వాడుకోకుండ నిషేధం విధించాలంటూ ఢిల్లీ హైకోర్టులో హీరో నాగార్జున పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను గురువారం జస్టిస్ తేజస్ కారియా విచారించారు. పర్సనాల్టీ రైట్స్ కోసం గతంలో బాలీవుడ్ హీరోహీరోయిన్లు అమితాబ్ బచ్చన్, ఐశ్వర్య, అభిషేక్ బచ్చన్, అనిల్ కపూర్ తదితరులు ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. సినీనటుల అనుమతి లేకుండా వారి పేరును వాడుకోవద్దంటూ గతంలో ఢిల్లీ హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో హీరో నాగార్జున ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు.

## పద్మావతి అమ్మవారిని దర్శించుకున్న ఉపరాష్ట్రపతి



**తిరుమల,సెప్టెంబర్25 చట్టం న్యూస్ :** ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్ గురువారం మధ్యాహ్నం తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు.ఆలయం వద్దకు

మిగతా 2వ పేజీలో..

## దసరా పండుగ వేళ

**ఉద్యోగులకు తీపి కబురు చెప్పిన ప్రభుత్వం**

**హైదరాబాద్, సెప్టెంబర్25 చట్టం న్యూస్** : దసరా నవరాత్రుల వేళ రేవంత్ రెడ్డి సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. పలువురు ఉద్యోగులకు దసరా కానుక ప్రకటించింది. అందులో భాగంగా రాష్ట్రంలో భూ భారతి ఫీల్డ్ టెక్నికల్ స్టాఫ్‌కు కాంట్రాక్ట్ ఉద్యోగులుగా ప్రభుత్వం గుర్తించింది. దీంతో 708 మంది ఎఫ్‌టీఎస్‌లను టీజీటీఎస్ కాంట్రాక్టు ఉద్యోగులుగా మారుస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అలాగే ఆ యా ఉద్యోగుల జీతాలు పెంచుతూ గురువారం ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో కాంట్రాక్ట్ ఉద్యోగులు అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు కొనగాల మహేష్ స్పందిస్తూ.. సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

# ఉల్లి ధరలతో కర్నూలు రైతు దిగాలు

**మొదటి పేజి తరువాయి..**

ధరే కిలో రూ. 20 నుంచి 25కి చేరింది. కర్నూలు జిల్లాలో మార్కెట్‌లోకి ఉల్లి ఈ యేడు భారీగా చేరింది. వర్షాల పరిస్థితుల కారణంగా ఉల్లి సాగు అనుకున్నంత జరిగినా ధరలు మాత్రం పెరగడం లేదని అంటున్నారు. పొరుగు రాష్ట్రాల్లో ఇటీవలి వర్షాలు, వరదల కారణంగా దిగుబడి తగ్గడంతో ధర కొండెక్కుతుందని భావించారు. దీంతో ఇక్కడి రైతులకు డిమాండ్ వస్తుందని భావించారు. ఈ యేడు దేశంలో ఉల్లి సాగు విపరీతంగాపెరగడంతో ధరలు దిగివచ్చాయి. కేవలం పది రోజుల వ్యవధిలోనే కిలో ఉల్లి ధర రూ. 10 నుంచి రూ. 15 వరకు మాత్రమే అమ్ముడువతోంది. ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో 20 రూపాయలు పలుకుతుండగా ఇది మరింత పెరిగే అవకాశం లేదు. రాష్ట్రంలో ప్రధానంగా ఉల్లి సాగు గద్వాల, వనపర్తి, మహబూబ్‌నగర్, సంగారెడ్డి, మెదక్, రంగారెడ్డి, వికారాబాద్, కొంతమేర కామారెడ్డి, సిద్దిపేట జిల్లాల్లో సాగవుతుంది. రాష్ట్రం నుంచి వస్తున్న ఉల్లితో పూర్తిస్థాయిలో అవసరాలు తీరే అవకాశం లేకపోవడంతో పొరుగు రాష్ట్రాలపై ఆధారపడాల్సి వచ్చేది. సాధారణంగా రాష్ట్ర మార్కెట్‌లకు మహారాష్ట్రలోని షోలాపూర్, ఔరంగాబాద్, నాసిక్, కర్ణాటకలోని శివమొగ్గ, రాయచూర్ ప్రాంతాలు, మధ్యప్రదేశ్‌లోని భోపాల్ నుంచి దిగుమతులు ఉంటాయి. అలాగే ఏపీలోని కర్నూలు నుంచి కూడా ఉల్లి సరఫరా అవుతుంది. అయితే ఈ ఏడాది మహారాష్ట్ర, కర్ణాటకల్లో కురిసిన కుండపోత వర్షాలతో ఉల్లి సాగుకు భారీ నష్టం వాటిల్లింది. కానీ కర్నూలు రైతులు విపరీతంగా సాగు చేయడంతో దిగుబడులు పెరిగాయి. ప్రస్తుత పరిస్థితుల్లో ఉల్లి వ్యాపారులు నిల్వలు పెంచడంలేదు. మొత్తంగా దిగుబడులు పెంచిన కర్నూలు రైతులు ధరలు లేక డీలా పడ్డారు.

# నా బొందిలో ప్రాణమున్నంత వరకు అభివృద్ధి చేస్తా : స్టాలిన్

**మొదటి పేజి తరువాయి..**

సర్టిఫికెట్లు, నిరుపేద మహిళలకు కుట్టు మిషన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తన సొంత నియోజకవర్గం కొళత్తూరులో అడుగుపెట్టగానే తనలో సంతోషం ఏర్పడుతుందని, ఈ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి ఆనందిస్తున్నానని చెప్పారు. రెండు గంటలపాటు నియోజకవర్గంలో పలు కార్యక్రమాల్లో పాల్గొని అనితా అచీవర్స్ అకాడమీలో విద్యార్థులందరినీ చూడగానే తనలో మరింత చురుకుదనం ఆవహిస్తోందని చెప్పారు. ఈ అకాడమీలో శిక్షణ పూర్తి చేసుకున్నవారంతా తమ పాఠ్యాంశాలకు సంబంధించిన విషయాలలో మరింతగా ప్రతిభాపాటవాలను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత పోటీ యుగంలో అంతర్జాలంలో లభించని సమాచారం అంటూ ఏదీ లేదని, అన్వేషిస్తే అన్ని వివరాలు అర్థమవుతాయన్నారు. ఆన్‌లైన్ కోర్సులపై కూడా యువత దృష్టిసారించాలన్నారు. కార్యక్రమంలో మంత్రి పీకే శేఖర్‌బాబు, మేయర్ ప్రియ, ఎంపీ డాక్టర్ కళానిధి వీరాసామి, రాజ్యసభ సభ్యుడు గిరిరాజన్, ఎమ్మెల్యేలు తాయగం కవి, జోసెఫసాముయేల్, వెట్రి అళగన్, డిప్యూటీ మేయర్ మహేషకుమార్, డీఎంకే స్థానిక నాయకులు నాగరాజన్, ఐసీఎఫ్ మురళి తదితరులు పాల్గొన్నారు.

# మద్యం దుకాణాల కేటాయింపు షెడ్యూల్ ఖరారు

**మొదటి పేజి తరువాయి..**

పేర్కొంది. ఇక అక్టోబర్ 23వ తేదీన లాటరీ పద్ధతిలో దుకాణాలను కేటాయించనున్నారు. 2025 డిసెంబర్ 1 నుంచి 2027 నవంబర్ 30వ తేదీ వరకు అంటే రెండేళ్ల కాలానికి అనుమతులతో ఎక్సైజ్ శాఖ కొత్త లైసెన్సులు జారీ చేయనుంది. కొత్త మద్యం దుకాణాలకు దరఖాస్తు రుసుం రూ. 3 లక్షలుగా నిర్ధారించారు. ఎక్సైజ్ చట్టం 1968 ప్రకారం శిక్ష పడిన వారు, ప్రభుత్వానికి బకాయిలు పడి సక్రమంగా చెల్లింపులు చేయని వారు దుకాణాలు పొందేందుకు అనర్హులు. ఇక మద్యం దుకాణాల కేటాయింపుల్లో గౌడ సామాజిక వర్గానికి 15 శాతం, ఎస్సీలకు 10, ఎస్టీలకు 5 శాతం రిజర్వేషన్లు కల్పించనున్నారు. ఈ నేపథ్యంలో రిజర్వేషన్ దరఖాస్తుదారులకు కుల ధ్రువీకరణ పత్రాన్ని తప్పనిసరి చేశారు అధికారులు.

# పద్మావతి అమ్మవారిని దర్శించుకున్న ఉపరాష్ట్రపతి

**మొదటి పేజి తరువాయి..**



చేరుకున్న ఉపరాష్ట్రపతికి అర్చకులు సంప్రదాయబద్ధంగా పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆయన ఆలయంలోని ధ్వజస్తంభానికి మొక్కుకుని శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆశీర్వాద మండపంలో టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు, జేఈవో వీరబ్రహ్మం అమ్మవారి ప్రసాదాలు అందజేసి శేష వస్త్రంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, అనగాని సత్య ప్రసాద్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, టీటీడీ బోర్డు సభ్యులు దివాకర్ రెడ్డి, రామ్మూర్తి, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు, సీవీఎస్వో మురళీకృష్ణ, తిరుచానూరు ఆలయ డిప్యూటీ- ఈవో హరీంద్రనాధ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# శ్రీశైలం,సాగర్‌లకు పెరుగుతున్న పర్యాటకులు

**మొదటి పేజి తరువాయి..**

తెలంగాణ టూరిజంశాఖ లాంచీలను నడిపించింది. నాగార్జునసాగర్ జలాశయం నీటిమట్టం గరిష్ట స్థాయికి చేరుకోవడం, ఉభయ రాష్ట్రాల తెలుగు ప్రజలకు ప్రయోజనం చేకూరనుంది. కృష్ణా పరివాహక ప్రాజెక్టులు అన్ని నిండుకుండలా మారి జలకళను సంతరించుకున్నాయి. నాగార్జునసాగర్ రిజర్వాయర్ గరిష్ట స్థాయికి చేరినందున ఆయకట్టు రైతులకు రెండు పంటలకు నీరందించే అవకాశం ఉంది. సాగర్ నిండడంతో రిజర్వాయర్ పరిధిలో మత్స్యకార్మిక కుటుంబాలు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి. రిజర్వాయర్‌లోకి సమృద్ధిగా వచ్చి చేరిన కృష్ణమ్మ చూసి సంబుర పడుతున్నారు. సాగర్ లోతట్టు ప్రాంతాల్లో ఇతర ప్రాంతాల నుంచి వలసవచ్చి ఇక్కడ స్థిర నివాసం ఏర్పర్చుకున్న గంగపుత్రులతో పాటు, చేపల వృత్తే జీవనాధారంగా మత్స్యకారులు ఉత్సాహంగా చేపల వేటకు ఉపక్రమిస్తున్నారు. ఇరవైకి పైగా మర బోట్లు, పుట్టీలు ఉండగా వాటిల్లో చేపల వేటకు వెళ్తారు. కుటుంబ సభ్యులంతా ఇదే వృత్తిపై ఆధారపడి నిత్యం రూ.వేలల్లో ఆదాయం పొందుతారు. వేటాడిన చేపలు కేరళ, కోల్‌కత్తా తదితర ప్రాంతాలకు ఎగుమతి అవుతాయి. లోతట్టు ప్రాంతం వెంట జీవనం సాగిస్తున్న గిరిజనం సైతం చాలావరకు చేపల వేటను వృత్తిగా చేసుకుని బతుకుదెరువును సాగిస్తున్నది. ప్రభుత్వం వీరికి కూడా లైసెన్స్‌లు జారీచేసి ప్రభుత్వం పరంగా చేయూతనిస్తోంది. సాగర్ నిండటంతో గిరిజనులకు సైతం ఉపాధి మెండుగా కలుగుతున్నది. కృష్ణా నదిలో మత్స్యకారులు ఏడాదిలో 300 రోజులపాటు చేపల వేటను కొనసాగిస్తారు. గతకొంతకాలం చేపలవేటకు దూరమైన మత్స్యకారులు రిజర్వాయర్‌లోకి భారీగా వచ్చిన నీటితో తిరిగి చేపల వేటకు సన్నద్ధం అవుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం గతేడాది రిజర్వాయర్‌లోకి భారీగా చేప పిల్లలను వదలడం.. అవి పెరిగి పెద్దవ్వడంతో పుష్కలంగా ఆదాయం వస్తుందని వారు చెబుతున్నారు.

# తిరుమలలో మరో ఆధునిక వసతి సముదాయం

## ఉపరాష్ట్రపతి చేతుల మీదుగా ప్రారంభం

తిరుమల,సెప్టెంబర్25(ఆర్ఎన్ఎ): తిరుమలలో శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తుల కోసం మరో అత్యాధునిక వసతి సముదాయం ప్రారంభమైంది. వేంకటాద్రి నిలయం యాత్రికుల వసతి సముదాయంను ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ఏపీ సీఎం చంద్రబాబు కలిసి ప్రారంభించారు. ముందస్తు బుకింగ్ లేకున్నా భక్తులకు వసతి కల్పించేలా రూ.102 కోట్లతో నూతన కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టారు. ఇందులో ఒకేసారి 4 వేల మందికి ఉచిత వసతి సౌకర్యం కల్పించనున్నారు. 16 డార్మిటరీలు, 2,400 లాకర్లు, 24 గంటలూ వేడి నీటి సదుపాయం ఇందులో ఉన్నాయి. పీఏసీ-5 ప్రాంగణంలో ఒకేసారి 80 మంది తలనీలాల సమర్పణకు వీలుగా కల్యాణకట్ట ఏర్పాటు- చేశారు. ఒకేసారి 1400 మంది



భోజనానికి వీలుగా రెండు డైనింగ్ హాళ్లు ఉన్నాయి. వసతి గృహం బుకింగ్ కౌంటర్‌ను ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్‌తో కలిసి సీఎం పరిశీలించారు. నూతన వసతిగృహంలో తొలి బుకింగ్ టోకెన్‌ను భక్తులకు అందించారు. కార్యక్రమంలో మంత్రులు లోకేశ్, ఆనం రామనారాయణరెడ్డి, అనగాని సత్యప్రసాద్, తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్ పాల్గొన్నారు. ఒకేసారి 1400 మంది భక్తులు భోజనం చేసేందుకు వీలుగా ఈ కాంప్లెక్సులో రెండు భారీ డైనింగ్ హాళ్లను కూడా అందుబాటు-లో ఉంచారు. ఈ సందర్భంగా వసతి గృహం బుకింగ్ కౌంటర్ లో బుకింగ్ జరుగుతున్న విధానాన్ని అధికారులు వివరించారు. తొలి వసతి బుకింగ్ టోకెన్ ఓ భక్తురాలికి సీఎం చంద్రబాబు అందించారు. తిరుమల పోటులో కొత్తగా తీసుకువచ్చిన ప్రసాదం తయారీ కోసం వినియోగించే సార్టింగ్ యంత్రాలను ప్రారంభించారు. అనంతరం ఈ ప్రాంగణంలోనే ఏర్పాటు చేసిన వ్యర్థాల సేకరణ యంత్రాన్ని ఇరువురు నేతలు ఆసక్తిగా పరిశీలించారు.

# మెగా డిఎస్సీని సాధించి చూపాం

**మొదటి పేజి తరువాయి..**

విద్యావ్యవస్థ నాశనం అయ్యిందని చంద్రబాబు మండిపడ్డారు.

తొలి సంతకం మెగా డీఎస్సీ ఫైల్ పైనే పెట్టానని చంద్రబాబు తెలిపారు. టీ-చర్లుగా నియామక పత్రాలు తీసుకున్న వారిని అభినందించారు. అవినీతి లేకుండా.. పారదర్శకంగా డీఎస్సీ ప్రక్రియ చేపట్టి.. టీ-చర్ల పోస్టింగ్ ఇచ్చామన్నారు. బాబు షూరిటీ-.. జాబ్ గ్యారెంటీ- అని చెప్పాను.. దాన్ని నిజం చేస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. రూ. 10 లక్షల కోట్లు- పెట్టు-బడులకు ఎంఓయూలు కుదుర్చుకున్నామని పేర్కొన్నారు. వాటి ద్వారా నిరుద్యోగులకు 10 లక్షల ఉద్యోగాలు రాబోతున్నాయని హర్షం వ్యక్తం చేశారు. 15 ఏళ్లల్లో 14 సార్లు డీఎస్సీని పెట్టి, 1,96,619 ఉద్యోగాలిచ్చామన్నారు. ప్రతి ఏడాది డీఎస్సీ ఉంటుంది.. నిరుద్యోగులు ప్రిపేర్ అవుతూ ఉండాలని ఆయన సూచించారు. డీఎస్సీని అడ్డుకునేందుకు 106 కేసులు వేశారని మండిపడ్డారు. అన్ని ఇబ్బందులను అధిగమించి డీఎస్సీ నిర్వహించిన లోకేష్ టీ-ంను చంద్రబాబు అభినందించారు. మహిళలకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు తెచ్చాం.. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయిందని చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ప్రధాని సూపర్ జీఎస్టీ తెచ్చారు.. ధరలు తగ్గించారని పేర్కొన్నారు. విద్యా రంగంలో సంస్కరణలు తెస్తున్నాం.. సన్న బియ్యంతో రుచికరమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని వివరించారు. పేరెంట్ టీ-చర్ల మీటింగులు నిర్వహిస్తున్నామని చెప్పారు. మన బడి-మన భవిష్యత్ పేరుతో మౌళిక సదుపాయాల కల్పన చేపడుతున్నట్లు- చెప్పుకొచ్చారు. టీ-చర్ల బదిలీల చట్టంతో పారదర్శకంగా ఒక్క ఫిర్యాదు కూడా లేకుండా బదిలీలు పూర్తి చేశామని ధీమా వ్యక్తం చేశారు. తల్లికి వందనం కింద ఎంత మంది పిల్లలున్నా.. ప్రతి ఒక్కరికి రూ.15 వేలు చొప్పున ఇచ్చామన్నారు.నారా లోకేష్ నో బ్యాగ్ డే విధానం తెచ్చారు.. ఇది వినూత్నంగా ఉందని చంద్రబాబు తెలిపారు. ఈసారి స్కూళ్లు తెరిచేలోగానే స్కూల్ కిట్లు-, పుస్తకాలు ఇచ్చామని పేర్కొన్నారు. అభివృద్ధితో ఉద్యోగాలు వస్తాయి.. ఆదాయం పెరుగుతుందన్నారు. తద్వారా సంక్షేమం సజావుగా సాగించవచ్చని వివరించారు. విలువలతో కూడిన విద్యను అందించేలా టీ-చర్లంతా పని చేయాలని ఆయన సూచించారు. పిల్లల్లో నైతిక విలువలను పెంచేలా టీ-చర్లు పాఠాలు చెప్పాలని తెలిపారు. పిల్లల్లో నైపుణ్యాలు పెంచే బాధ్యత టీ-చర్లు తీసుకోవాలని ఆదేశించారు. మారిన పరిస్థితులకు అనుగుణంగా టీ-చర్లు అప్డేట్ అవుతూ ఉండాలన్నారు. భవిష్యత్తులో విద్యా రంగంలో ఎలాంటి మార్పులు రాబోతున్నాయోననేది టీచర్లు ఊహించగలగాలని చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. తాను నిత్య విద్యార్థినని.. కొత్త విషయాలు నేర్చుకుంటానని సీఎం చంద్రబాబు



తెలిపారు. అవి ప్రజలకు ఉపయోగపడతాయనుకుంటే వాటిని అమలు చేస్తానని స్పష్టం చేశారు. 2019-24 మధ్య కాలం విద్యా వ్యవస్థకు ఓ శాపమని ఆరోపించారు. 10 లక్షల మంది పిల్లలు ప్రభుత్వ స్కూళ్ల నుంచి ప్రైవేట్ స్కూళ్లకు వెళ్లిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ విద్యా రంగాన్ని 19వ స్థానానికి దిగజార్చారని మండిపడ్డారు. ఇంగ్లిష్ మీడియం పేరుతో ప్రాథమిక విద్యా వ్యవస్థను నాశనం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాకే విద్యా వ్యవస్థలో మార్పులు వచ్చాయని అన్నారు. నో అడ్మిషన్లు బోర్డులు పెట్టే స్థాయికి ప్రభుత్వ పాఠశాలలను తెచ్చామని ధీమా వ్యక్తం చేశారు. ఇది మరింతగా పెరగాలని కోరుకుంటున్నట్లు- చెప్పారు. విద్యాశాఖ కఠినంగా ఉంటు-ందని చెప్పాను.. అయినా లోకేష్ ఛాలెంజిగ్గా తీసుకున్నారని గుర్తు చేశారు. ప్రాథమిక విద్య బాగుంటే ఉన్నత చదువులు అద్భుతంగా ఉంటాయని, దీంతో అభివృద్ధిలో రాష్ట్రం దూసుకెళ్తుందని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో విద్యాశాఖమంత్రి నారా లోకేశ్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మెగా డీఎస్సీ విజేతలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# దేవి శరన్నవరాత్రి ఉత్సవాల ప్రత్యేక పూజల్లో పాల్గొన్న చిలువేరు సమ్మయ్య గౌడ్.

**జగన్మాత కు 11 రోజులకు పట్టు వస్త్రాలు బహుకరించి ఆశీర్వాదం అందుకున్న సమ్మి గౌడ్**



కేసముద్రం చట్టం న్యూస్ 25 తాళ్ల పూస పల్లి గ్రామం లో అన్నదాత యూత్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు నరేటి కొమురయ్య గౌడ్,గౌడ సంఘం అధ్యక్షులు సత్తయ్య గౌడ్,గంగోత్రి సంఘం అధ్యక్షురాలు తీగల సునీత,మహిళా సోదరిమనులతో,కమిటీ సభ్యుల తో కలిసి దేవి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న చిలువేరు గౌడ్.విగ్రహ దాతగా ముందుండి విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొని ప్రతీ రోజు అమ్మవారి అలంకరణలో భాగంగా పదకొండు రోజులకు 11 పట్టు వస్త్రాలు బహుకరించారు.ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ ఆ దుర్గామాతతల్లి ప్రత్యేక పూజలలో పాల్గొని పట్టు వస్త్రాలు సమర్పించే చక్కటి అవకాశం నాకు కల్పించినందుకు ఆ జగన్మాతకు అదేవిధంగా కమిటీ సభ్యులందరికీ నా తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని,ఆ తల్లి తాళ్ల పూస పల్లి గ్రామ ప్రజలను,యువతను ప్రతి ఒక్క కుటుంబాన్ని సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో పాడి సంపదలతో సంపన్నులు అయ్యే విధంగా తల్లి ఆశీర్వాదం ఉండాలని కోరుకున్నారు.అదేవిధంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ.మాకు విగ్రహ దాతగా నిలిచి దుర్గామాతకు పట్టు వస్త్రాలు బహుకరించి మా ఆహ్వానం మేరకు పూజల్లో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందని ఆ జగన్మాత ఆశీస్సులు సమ్మయ్య గౌడ్ కి వారి కుటుంబ సభ్యులకి ఎల్లవేళలా ఉండాలని వారి ఆశయాలు ఆ తల్లి నెరవేర్చాలా ప్రజలందరికీ అండగా ఉండడమే కాకుండా తనను ఉన్నత స్థాయికి చేరే విధంగా ఆ తల్లి ఆశీస్సులు ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కమలాకర్ గౌడ్,రాజు,హరీష్, రాజేష్,విజయ్,మధుకర్,సంతోష్, రాజేష్,నరేందర్,సురేష్, అనుదీప్,సురేష్,ప్రభాకర్,రమేష్,సాయి, హరీష్, బాలరాజు సత్యప్రసాద్,మహేష్,యాకన్న,వల్లాల రాజేందర్ గౌడ్,వంగ సురేందర్ గౌడ్,వల్లాల శ్రావణ్ గౌడ్,తీగల మనోజ్ గౌడ్,మెంచు వంశీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం హమాలి చార్జీలు రాష్ట్ర ప్రభుత్వం భరించాలి

**భూదాన్ పోచంపల్లి బీసెప్టెంబర్ 25 (చట్టం ప్రతినిధి) :** వరిధాన్యం హమాలీ చార్జీలు రాష్ట్ర ప్రభుత్వం భరించి,బకాయి పడ్డ హమాలీ చార్జీలను తిరిగి రైతులకు చెల్లించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారిని కలిసిన రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు విజయపాల్ రెడ్డి ,నాయకులు మేకల సంజీవరెడ్డి ఒప్పించడం జరిగింది.



# అసెంబ్లీలో బాలకృష్ణ సంచలన వ్యాఖ్యలు

**మొదటి పేజి తరువాయి..**

తరువాత జగన్ పై నుంచి కిందకు వచ్చి.. వాళ్లకు అపాయింట్‌మెంట్ ఇచ్చి వాళ్లతో మాట్లాడి.. వెనక్కి పంపించారని ఆయన ప్రస్తావించారు. ఇంతలో కామినేని శ్రీనివాస్ వ్యాఖ్యలను బాలకృష్ణ ఖండించారు. ఆయన అన్ని అసత్యాలు చెబుతున్నారని బాలకృష్ణ అన్నారు. చిరంజీవి గట్టిగా మాట్లాడటం వల్లే జగన్ అపాయింట్‌మెంట్ ఇచ్చారన్నది పచ్చి అబద్ధమన్నారు. సైకోని ఇండస్ట్రీ నుంచి కొందరు కలవడానికి వెళ్లినప్పుడు చిరంజీవి గట్టిగా అడిగితేనే జగన్ వచ్చారు అనడం అబద్ధం. గట్టిగా ఎవ్వరూ అడగలేదు. సినిమా ఇండస్ట్రీ మినిస్టర్‌ను కలవమన్నారు. చిరంజీవి గట్టిగా అడగడం వల్లే జగన్ వచ్చాడట.. అలా ఎవ్వరూ అడగలేదని బాలకృష్ణ స్పష్టం చేశారు. జగన్ హయాంలో సినీ ప్రముఖులకు అవమానం జరిగితే గట్టిగా ఎవ్వరూ అడగలేదన్నారు. జగన్ ప్రభుత్వంలో సినీ ప్రముఖులకు అవమానం జరిగిందంటూ సభలో ఎమ్మెల్యే కామినేని చేసిన వ్యాఖ్యలను ఉద్దేశించి బాలకృష్ణ ఆవేశంగా ప్రసంగించారు. ఆ రోజు సినీ ప్రముఖులను జగన్ కలిసేందుకు ఇష్టపడకపోతే.. చిరంజీవి గట్టిగా ఆడిగాక జగన్ సినీ ప్రముఖులను కలిశారన్న కామినేని వ్యాఖ్యలతో బాలయ్య ఏకీభవించలేదు.కామినేని మాటలకు అభ్యంతరం వ్యక్తం చేసిన బాలకృష్ణ.. ఆ రోజు గట్టిగా అడిగిన వారెవ్వరూ లేరని సభకు స్పష్టం చేశారు. ఆ సైకోని కలిసేందుకు తనకు ఆహ్వానం వచ్చినా వెళ్లలేదన్న విషయాన్ని బాలకృష్ణ గుర్తు చేశారు. చిరంజీవిని అవమానించారని అనడం వరకూ వాస్తవమే అని చెప్పిన బాలకృష్ణ.. కూటమి ప్రభుత్వంలోనూ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ తయారు చేసిన లిస్ట్ లో తనది 9వ పేరుగా ముద్రించారన్నారు.

# ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి

**మొదటి పేజి తరువాయి..**

కాత్యాయనుని ఆశ్రమంలోనే ఆమె అవతరించిందని చెప్పబడుతుంది. అందువల్ల ఈ అవతారం కాత్యాయినీ అనే పేరుతో ప్రఖ్యాతి పొందింది.పురాణ గాథల ప్రకారం కాత్యాయనీ దేవి సింహవాహనంపై ఆరూఢమై, చతుర్భుజాలతో, ఒక చేతిలో ఖడ్గం, మరొక చేతిలో త్రిశూలం, మూడో చేతిలో కమలం, నాలుగో చేతితో అభయముద్రలో భక్తులకు రక్షణ వాగ్దానం చేస్తుంది. ఆమె దివ్య కాంతి రాక్షససేనలను సమూలంగా నాశనం చేసి, మహిషాసురుని సంహరించింది. శారదా నవరాత్రుల్లో ఆరవ రోజున కాత్యాయనీ అమ్మవారిని పూజించడం ముఖ్యంగా సూచించబడింది. పురాణ వచనాల ప్రకారం ఆమెను ఆరాధించే వారు..అడ్డంకుల తొలగింపును,వివాహయోగ ప్రాప్తిని, శారీరక-మానసిక ఆరోగ్యాన్ని,ఆధ్యాత్మిక శక్తిని పొందుతారని నమ్మకం.ప్రత్యేకించి వివాహయోగం ఆలస్యమవుతున్న యువతులు కాత్యాయనీ వ్రతాన్ని ఆచరించితే త్వరితగతిన శుభముహూర్తం లభిస్తుందని స్కాంద పురాణం, మార్కండేయ పురాణం గాథలు సూచిస్తున్నాయి.ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గమ్మ ఆలయంలో ప్రతి సంవత్సరం నవరాత్రుల నాల్గవ రోజు కాత్యాయనీ అలంకారం ఘనంగా జరుగుతుంది. తెల్లని పట్టు- వస్త్రాలలో, సింహవాహనంపై దివ్యరూపంలో అమ్మవారిని దర్శించుకునేందుకు వేలాది మంది భక్తులు తరలివచ్చారు. దేవాలయ పరిసరాలు జై కాత్యాయనీ మాతా నినాదాలతో మారుమ్రోగాయి.

# బాల్య వివాహ నిరోధక చట్టంపై అవగాహన సదస్సు..!




**కర్నూల్, చట్టం న్యూస్ (25 సెప్టెంబర్ 2025):**
స్టేట్ లీగల్ సర్వీసెస్, అమరావతి వారి ఆదేశాల మేరకు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు అధ్యక్షులు జి. కబర్ధి సూచనల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి గురువారం కర్నూలు కోర్టు కాంపౌండ్ లో గల న్యాయ సేవా సదన్ నందు "బాల్య వివాహ నిరోధక చట్టం " పై పురోహితులకు, పాస్టర్స్ కు, గవర్నమెంట్ కాజి లకు, టెంపుల్స్ ఏ. ఓ. లకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సు లో జడ్జి మాట్లాడుతు ఎవరైనా గాని బాల్య వివాహాలు చేయమని మీ దగ్గరికి వస్తే మీరు సంబధిత శాఖ లకు గాని 15100 టోల్ ఫ్రీ నంబర్ కు గాని తెలియ జె స్తే వెంటనే ఆ వివాహాన్ని అపి వేస్తామని తెలిపారు. అలాగే కొత్త చట్టాల ప్రకారం బాల్య వివాహాలు చేసిన వారికి 2 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష కలదని తెలిపారు. ఐసీడీస్ ఆఫీసర్ శారద మాట్టాడుతూ ప్రతి గ్రామములో గ్రామ కమిటీ లు కలవని వారికి బాల్య వివాహ లపై సమాచారం యిస్తే వెంటనే వారు ఆ వివాహన్ని అపి వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ చేస్తారని తెలిపారు. డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శివరాం మాట్లాడుతూ ఎవరికైనా బాల్య వివాహ లపై సమాచారం తెలిస్తే వెంటనే మహిళ పోలీసు లకు మరియు ఐసీడీస్ ఆఫీసర్ లకు గాని సమాచారం ఇవ్వాలని తెలిపారు, బాల్య వివాహాలు చేసిన వారికి మరియు చేయించిన వారికి కఠిన శిక్షలు కలవని తెలిపారు. ఈ సదస్సు లో ఎండోమెంట్ డిపార్ట్మెంట్ ఆఫీసర్స్ మరియు టెంపుల్ ఈవోస్,కర్నూలు నగర బ్రాహ్మణ సంఘము అధ్యక్షులు సందే చంద్ర శేఖర్, ఉపాధ్యక్షులు కంచు గంటల శ్యాంసుందర్,రవిచంద్ర శర్మ, ఖాజీలు , పాస్టర్లు, బచ్పన్ బచావో ఆందోళన్ చైల్డ్ రైట్స్ ఎన్జీవో మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల లేబర్ ఆఫీస్ మార్చాలి

**-ఏఐసీటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మరిపెల్లి మొగిలి**



**కేసముద్రం చట్టం న్యూస్ సెప్టెంబర్ 25 మండలం :** కార్మికుల కష్టాలు తీరాలంటే ఈ మండలాన్ని మళ్లీ మహబూబాద్ లేబర్ ఆఫీస్ పరిధిలోకి చేర్చాలని ఏఐసిటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మరిపెల్లి మొగిలి అన్నారు. కేసముద్రం మండలాన్ని మహబూబాబాద్ లేబర్ ఆఫీస్ పరిధిలోకి మార్చాలని కోరుతూ తహసీల్దార్ ద్వారా ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ సౌజన్యకు గురువారం ఆ సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మరిపెల్లి మొగిలి మాట్లాడుతూ కేసముద్రం మండలంలో భవన నిర్మాణ కార్మికులు, వివిధ రంగాల్లో పనిచేసే దాదాపు 5 వేల మంది ఉన్నారని తెలిపారు. వీరికి ప్రభుత్వం నుంచి లభించే సంక్షేమ పథకాలు, లేబర్ కార్డుల జారీ, పరిహారం క్లైయిమ్ దరఖాస్తుల కోసం తప్పనిసరిగా లేబర్ కార్యాలయాన్ని ఆశ్రయించాల్సి వస్తుందని తెలిపారు. గతంలో మహబూబాబాద్ లేబర్ ఆఫీస్ పరిధిలో ఉన్నప్పుడు 18 కిలోమీటర్ల దూరంలోనే పనులు పూర్తయ్యేవని తెలిపారు. అయితే ఇప్పుడు తొర్రూరు పరిధిలోకి మార్చడంతో 32 కిలోమీటర్ల దూరం వెళ్ళాల్సి వస్తోందని, దాంతో ఒకరోజు మొత్తం సమయం వృథా అవ్వడమే కాకుండా ఆ రోజు కూలీ కూడా కోల్పోతున్నారని తెలిపారు. రోజూవారీ కూలీతో కష్టపడి జీవనోపాధి నెట్టుకొస్తున్న కార్మికులపై ఇది అన్యాయని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు సులభంగా చేరాలంటే సమీపంలోనే కార్యాలయం ఉండాలని అన్నారు. అయితే తొర్రూరుకు వెళ్లి రావడం వల్ల కార్మికులు ప్రయాణ ఖర్చులు భరించలేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక రోజు సంపాదన పోతుందని, ఈ పరిస్థితుల్లో కుటుంబాలు ఆర్థికంగా దెబ్బతింటున్నాయి అని మొగిలి ఆవేదన వ్యక్తం చేశారు.
ఈ సమస్యను పరిష్కరించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. కేసముద్రం మండలాన్ని మళ్లీ మహబూబాబాద్ లేబర్ ఆఫీస్ పరిధిలోకి చేర్చాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రాన్ని రెవిన్యూ ఇన్స్పెక్టర్ సౌజన్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐసిటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జాటోత్ బిచ్యానాయక్, వాంకుడోత్ మొగిలి, ఎడ్ల శ్రీను, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్,ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్




**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25,(చట్టం న్యూస్) :** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ని గురువారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా హాస్పిటల్ లోని క్యాజువాలిటీ, ఏఎంసీ, ఐసీయూ, గైనకాలజీ, జనరల్ మెడికల్ వార్డ్, అన్ని వార్డులు తిరుగుతూ ప్రజలకు అందుతున్న వైద్య సేవల గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది హాజరు వివరాలు, ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ రిజిస్టర్లను పరిశీలించారు. వైద్యం కోసం వచ్చే సామాన్య ప్రజలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా వైద్య సేవలు అందించాలని,పరిసరాలు వార్డులను నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాధులు చికెన్ గున్యా, మలేరియా,టైఫాయిడ్, విష జ్వరాలు,తదితర వైద్య సమస్యలతో బాధపడుతూ వైద్యం కోసం వచ్చే వారికి వెంట వెంటనే పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న వారిని అడ్మిట్ చేసి వైద్య సేవలు అందించాలన్నారు.ప్రతి వార్డులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని,ప్రధాన ఆసుపత్రి వద్ద నిత్యం అవుట్ పోస్ట్ సిబ్బంది ఉండాలని, ప్రజలకు, వైద్యులకు రక్షణగా పోలీస్ సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలని సూచించారు. పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి, సిబ్బందికి హాస్పిటల్ వద్ద తీసుకోవాల్సిన చర్యలపై ఎస్పీ తగు సూచనలు చేశారు.హాస్పిటల్లో పేషెంట్ల సహాయకుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు.
హాస్పిటల్లో తీసుకుంటున్న చర్యల గురించి (ఇన్చార్జి) సూపరిటెంట్ డాక్టర్ జగదీశ్వర్ కలెక్టర్, ఎస్పీలకు వివరించారు.ఈ తనికెల్లో కలెక్టర్, ఎస్పీల వెంట (ఇన్చార్జి) సూపరిటెంట్ డాక్టర్ జగదీశ్వర్, వార్డుల వైద్యులు, సిబ్బంది ఉన్నారు.

# స్థలం అక్రమ దారులపై చర్యలు తీసుకోండి

**అధికారులకు ఫిర్యాదు చేసిన బాధితులు**



**అందోల్ మండల్ ప్రతినిధి సెప్టెంబర్. 25.(చట్టం)న్యూస్ :** సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలం జోగిపేట రుద్రారం కర్నేశ్వర్, చింతకుంట బిక్షపతి,బాయికాడి ఆనంద్ అనే భూ యజమానులు వారికి సంబంధించిన స్థలం తుపాకుల సునీల్ కుమార్,పట్లూరి శివ శేఖర్ మరియు కొంతమంది ముదిరాజ్ సంఘం పేరిట వారి స్థలం అక్రమనకు ప్రయత్నిస్తున్నారంటూ బాధితులు ఆందోల్ జోగిపేట మున్సిపల్ కమిషనర్,జోగిపేట తహసిల్దార్,జోగిపేట పోలీస్,జిల్లా ఎస్పీ కార్యాలయం, మరియు జిల్లా కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు ఫిర్యాదు చేశారు. జోగిపేటలోని క్లాక్ టవర్ వద్ద శివపార్వతి ఆలయం పక్కన ఉన్న ఖాళీ స్థలం జోగిపేట ముదిరాజ్ సంఘం పేరిట తుపాకుల సునీల్ కుమార్,పట్లూరి శివ శేఖర్ మరి కొంతమంది వ్యక్తులు సంఘం పేరిట స్థలం ఆక్రమణకు ప్రయత్నిస్తున్నారు అని ఫిర్యాదులో పేర్కొన్నారు.
సర్వే no :- 560/2/3, 560/3/2/3, 561/1/3, 561/2/3, 561/4, 563/1/3, 563/2/3, 563/4, 564/2/2, 564/4, 565/2.
మొత్తము - 2acre.34గుంటలు.75
ఇట్టి స్థలం పైన పేర్కొన్న బాధితుల పేరుపై ఉన్నదంటూ వారు చెప్పుకొచ్చారు. ఇట్టి స్థలం రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ నెంబర్ :- 5127/2019 వారు కొన్నట్లుగా ఫిర్యాదులో పేర్కొన్నారు.వారి స్థలంలోకి అక్రమంగా ప్రవేశించి ముదిరాజ్ సంఘం పేరిట ఆలయం కడుతున్నామంటూ 10 రోజుల క్రితం వాట్సాప్ మరియు పేపర్ ప్రకటనలో బాధితులు చూసేంతవరకు తెలియదంటూ చెప్పుకొచ్చారు. వారిపై చర్యలు తీసుకొని మా భూమి కాపాడాలంటూ అధికారులకు మొరపెట్టుకున్నారు.

## అంగన్‌వాడీలకు దసరా సెలవులు

**తొలిసారి 8 రోజుల పాటు మంజూరు**

హైదరాబాద్,సెప్టెంబర్25 : రాష్ట్రంలో అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం ఈ నెల 27 నుంచి అక్టోబర్ 4 వరకు ఎనిమిది రోజుల పాటు- దసరా సెలవులు మంజూరు చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. అంగన్వాడీల చరిత్రలో తొలిసారిగా దసరా సెలవులు ఇవ్వడం ఇదే ప్రథమం. ప్రభుత్వ పాఠశాలల మాదిరిగానే దసరా, బతుకమ్మ పండగలు జరుపుకునే విధంగా దసరా సెలవులు మంజూరు చేయాలని ఐఎన్టీయూసీ అనుబంధ తెలంగాణ స్టేట్ ఇందిరా ప్రియదర్శిని అంగన్వాడీ టీచర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ బి.అన్నపూర్ణ, ఇతర ప్రతినిధుల బృందం మంత్రి సీతక్కను ప్రత్యేకంగా కలిసి ఇటీ-వల విజ్ఞప్తి చేశారు. వీరి విజ్ఞప్తిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన మంత్రి సీతక్క సెలవులు మంజూరు చేయించారు. ఈ మేరకు 27 నుంచి అక్టోబర్ 4 వరకు దసరా సెలవులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు విడుదలయ్యాయి. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ టేక్ హోమ్ రేషన్ విధానంలో లబ్ధిదారులకు యధావిధిగా పోషకాహారాన్ని అందజేయాలని సూచించారు. అంగన్వాడీలకు సెలవులు మంజూరు చేసినందుకు ప్రభుత్వానికి, మంత్రి సీతక్కకు అంగన్వాడీ టీ-చర్లు, హెల్పర్లు కృతజ్ఞతలు తెలిపారు. 8 రోజుల పాటు- అంగన్‌వాడీ కేంద్రాలు మూసి ఉండనున్నాయి.

## ధర్మపురి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్




**ధర్మపురి, సెప్టెంబర్ 25 చట్టం.:** జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం రాయపట్నం గ్రామంలో 12 లక్షల వ్యయంతో నిర్మించబోయే అంగన్వాడీ భవన నిర్మాణ పనులకు రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గురువారం రోజున శంకుస్థాపన చేశారు. అనంతరం అదే గ్రామంలో 5 లక్షల వ్యయంతో చేపట్టిన అంబేద్కర్ సంఘ భవన మిగులు పనులకు కూడా శంకుస్థాపన చేశారు.
అలాగే గ్రామంలో 1.5 లక్షల వ్యయంతో ఎలక్ట్రిక్ లైట్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం ధర్మపురి మండలం దొనూర్ గ్రామంలో 16 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు.అదే గ్రామంలో 10 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. గ్రామ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని, ప్రతి ఇంటికీ అభివృద్ధి ఫలాలు చేరేలా చర్యలు తీసుకుంటామని మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లంబాడీ ఆత్మ గౌరవ సభకు తరలి వెళ్లిన మండల నాయకులు



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25,(చట్టం న్యూస్) :**
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో లంబాడీల హక్కుల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన లంబాడీ ఆత్మ గౌరవ సభకు కరే ధారా సింగ్ ఆధ్వర్యంలో చిన్నగూడూరు మండల కేంద్రం నుంచి వివిద గ్రామాల తండాల నుంచి సుమారు 300 మంది తరలించడం జరిగిందని ఆసంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు చందులాల్, చిన్న గూడూరు మండల సేవాలాల్ సేన అధ్యక్షులు బాధావత్ సురేష్, సంఘం నాయకులు యాకి, మంగ్యా, యాకూబ్, చంద్రశేఖర్, చిరంజీవి, భాస్కర్, వీరన్న, బద్రు, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## ఖాతాదారుల అభివృద్ధియే లక్ష్యంగా సేవలు

**పోచంపల్లి అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్**




**భూదాన్ పోచంపల్లి బీసెప్టెంబర్ 25 (చట్టం ప్రతినిధి) :** ఖాతాదారుల వాటాదారుల అభివృదే లక్ష్యంగా సేవలు అందిస్తున్నామని పోచంపల్లి అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ అన్నారు పట్టణ కేంద్రంలోని అర్బన్ బ్యాంకు ప్రధాన కార్యాలయంలో 51వ సర్వసభ్య సమావేశం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 శాఖలతో బ్యాంకు సేవలు అందిస్తుందని త్వరలో 22 శాఖలుగా ఏర్పడనుందన్నారు బ్యాంకింగ్ రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులకు అనుగుణంగా సిబ్బందితో నైపుణ్యాలను పెంపొందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈవో సీత శ్రీనివాస్ ,వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్ ,మాజీ ఎంపీపీలు మాడుగుల ప్రభాకర్ రెడ్డి , బడుగు దానయ్య , కర్నాటి పాండు , కస్తూరి సుదర్శన్ , డైరెక్టర్లు కర్నాటి బాలసుబ్రమణ్యం ,సురపల్లి రమేష్, కొండమడుగు ఎల్ల స్వామి , ఏలే హరిశంకర్ ,మక్తాల నరసింహ ,రాపోలు వేణు పాల్గొన్నారు .

## వై యస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణ రెడ్డి



**నార్పల సెప్టెంబర్ 25, (చట్టం) న్యూస్ :** వైయస్సార్సీపీ పార్టీ అధ్యక్షుడు, రాష్ట్రం మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లిలోని వైకాపా పార్టీ కార్యాలయంలో శింగనమల నియోజకవర్గ వైకాపా పార్టీ సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నార్పల సత్యనారాయణ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.

# అమెరికా ఆంక్షలకు అనుగుణంగా సాగాలి

అమెరికా అధ్యక్షుడు ట్రంపు లేపుతున్న కంపు కారణంగా ప్రపంచ దేశాలు అనేక ఇబ్బందుల్లో పడుతున్నాయి. ప్రధానంగా భారతదేశ యువత పరిస్థితి డోలాయమానంలో పడింది. ఎంఎస్, ఎంబిఎ చదువులు అక్కడే చదివి ఉద్యోగాలు పొందాలన్న వారి కలలపై ట్రంప్ నీళ్లు చట్టారు. ఇటీవల హెచ్-1 బి వీసాలను వ్యాపారంగా మార్చడంతో ఇప్పుడు అమెరికా వెళ్ళి ఇక చదువుకోవడం కష్టంగా మారింది. ఇకపోతే అమెరికాలో ఉన్నత చదువులు చదివిన భారతీయులు ఉద్యోగాలు లేక అక్కడ మగ్గుతున్నారు. మన దేశంలో ఉద్యోగాలు దక్కక ఎంతోమంది విదేశాలకు వెళ్లినా వారికి భరోసా దక్కడం లేదు. అటు ఉద్యోగాలు దొరక్క..బ్యాంకు రుణాలు కట్టలేక నానా అవస్థలు పడుతున్నారు. పోనీ దేశానికి వచ్చి ఇక్కడేమైనా చేద్దామా అంటే ఇక్కడా పరిస్థితి దారుణంగా ఉంది. దేశంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కనిపించడం లేదు. ఉన్న ఉద్యోగులను మెల్లగా తీసేస్తున్నారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల ఫలితంగా నిరుద్యోగం పెరుగుతున్నది. అలాగే ప్రైవేట్ పెట్టుబడులు తగ్గుతున్నవి. ప్రభుత్వ ఉద్యోగాలకోసం యువత ఎదురుచూడటం ఈ మధ్యకాలంలో ఎక్కువవుతున్నది. ఇలాంటి తక్షణ, అత్యవసర సమస్యల పరిష్కారం పట్ల దృష్టిసారించాల్సిందిపోయి నిర్లిప్తంగా ఉంటున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఓటు బ్యాంక్ పథకాలతో రాటుదేలాయి. విద్యా,ఉపాధి రంగాలను ప్రోత్సహించడం లేదు. విదేశాలపై ఆధారపడి వద్దంటున్న ప్రధాని మోడీ ఇక్కడ ఉపాధి, ఉద్యోగ రంగాలను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తామన్న భరోసా ఇవ్వడం లేదు. రాజకీయ పార్టీలు ప్రజా సంక్షేమం, అభివృద్ధి కేంద్రంగా పాలన సాగించడం లేదు. ఈ క్రమంలో ముందు ఆర్థిక వ్యవస్థ బలపడాలి. తరవాత స్వయం ఉపాధి పథకాలు భారీగా చేపట్టాలి. కానీ కేంద్ర ప్రభుత్వం ఈ దిశంగా చర్యలు తీసుకోవడం లేదు. ఆర్థిక మందగమనంపై దిద్దుబాటు చర్యలు తీసుకోవడం లేదు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే కొనసాగుతున్నా ముందే చర్యలు తీసుకుని ఉంటే కొంతయినా పరిస్థితి మెరుగు పడేది. నిజానికి మనది మిశ్రమ ఆర్థిక వ్యవస్థ. గ్రామీణ ఆర్థికరంగం బలోపేతం కావాలి. కానీ అలా జరగడం లేదు. అమెరికా లాంటి దేశాలు ఆంక్షలు విధిస్తే అతలాకుతలం కావడం మినహా గత్యంతరం లేని దుర్భర పరిస్థితుల్లో ఉన్నాం. ఇప్పుడు యువత మిగతా దేశాల వైపు చూస్తోంది. ఈ క్రమంలో కేంద్రం కఠిన నిర్ణయాలతో ముందుకు రావాల్సి ఉంది. ఇకపోతే రాష్ట్రాల్లో కులవృత్తులకు ప్రోత్సాహం దక్కడంలేదు. వ్యవసాయం, దాని అనుబంధ రంగాలను బలోపేతం చేసే చర్యలు తీసుకోవడం లేదు. నిరుద్యోగులను గట్టెక్కించే చర్యలకు బదులు, పన్నుల వసూళ్లపైనే దృష్టి సారిస్తున్నారు. దీంతో ఉద్యోగ,ఉపాధి రంగాలు తీవ్రంగా ప్రభావం చూపుతున్నాయి. డాలర్ బలపడుతుండే తప్ప రూపాయి బలపడడం లేదు. రోజురోజుకూ రూపాయి మరింత బలహీనం అవుతోంది. దీనిని పట్టించుకోక పోవడం వల్ల మాంద్యం దుస్థితి ఏర్పడిందనే చెప్పాలి. కారణాలను ఎవరో ఒకరిమీద నెట్టి తప్పించుకోవడం కన్నా దూరదృష్టితో సాగివుంటే ఇలాంటి దుస్థితి వచ్చేది కాదు. అమెరికా పెడుతున్న ఇబ్బందులు, సుంకాల నేపథ్యంలో డాలర్‌తో మారక విలువను అధీనంలోకి తెచ్చుకోక పోతే మరిన్ని కష్టాలు తప్పవు. అలాగే ఎగుమతులకు ప్రాధాన్యం పెరగాలి. అనవసర దిగుమతులకు కళ్లెం వేయాలి. లేకుంటే విదేశీ మారక నిల్వలపై తీవ్రప్రభావం చూపనుంది. దీంతో రూపాయి మరింత బలహీన పడనుంది. ఈ దశలో ఆర్థిక మందగమనానికి చికిత్స వేసేందుకు ప్రభుత్వం గట్టిగానే ప్రయత్నాలు చేయాల్సి ఉంది. ఆర్థికవృద్ధికి ఊతమిచ్చేందుకు చర్యలను ప్రకటించి అమలు చేయాలి. కేవలం జిఎస్టీ తగ్గింపులే కాకుండా దేశీయంగా వస్తూత్పత్తి ధరలు దిగివచ్చేలా చేయాలి. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచే పారిశ్రామిక రంగానికి రుణాలు ఏ మాత్రం అందు బాటులోకి రాకపోవడంతో మార్కెట్‌లో మాంద్యం ఏర్పడిందని అప్పట్లో విమర్శలు వచ్చాయి. అది జిడిపి వృద్ధిరేటు దిగజారడానికి దారి తీసిందని విశ్లేషించారు. చిన్న మధ్యతరహా పరిశ్రమలకైతే రుణ వితరణలో ప్రతికూల వృద్ధి నమోద యింది. దేశ చరిత్రలో పారిశ్రామిక రంగానికి వాణిజ్య రుణాలు భారీగా తగ్గడం కూడా ఇదే ప్రథమమని భావించారు. ఎన్‌డిఎ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ పెట్టుబడి వ్యయాలను గణనీయంగా పెంచడం ద్వారా ఆ లోటును పూడ్చింది. అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు పెరుగు తుండటం, అమెరికా వాణిజ్య యుద్ధ భయాలు, యుద్ధాలు కూడా మన ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. కరెన్సీలు దారుణంగా పతనమవడం వంటి అంశాలు మన విదేశీ మారకపు మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీస్తున్నాయి. రూపాయి క్షీణత ఇలాగే కొనసాగితే దిగుమతులపై ఎక్కువగా ఆధారపడే మన దేశానికి ఆర్థిక ఇబ్బందులు తప్పేలా లేవు. వాణిజ్యలోటు, కరెంటు ఖాతా లోటు, ద్రవ్యోల్బణం పెరిగేందుకు రూపాయి పతనం పరోక్షంగా దోహదపడే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. రూపాయి క్షీణతతో దిగుమతులు భారమవుతాయి. చమురు, పసిడి దిగుమతుల వ్యయాలు పెరిగితే, దేశ వాణిజ్య లోటు అధికమవుతుంది. దిగుమతుల కోసం విదేశీ మారకపు నిల్వలను అధికంగా ఖర్చు చేయాల్సి రావడంతో, కరెంటు ఖాతా లోటు కూడా పెరుగు తుంది. విదేశీ ప్రయాణాలు, చదువుల ఖర్చులు భారమవుతాయి. పెట్రోలు, డీజిల్ ధరలు పెంచాల్సిన పరిస్థితి నెలకొంటుంది. దీంతో రవాణా వ్యయాలు పెరిగి సరకులు ప్రియమవుతాయి. అప్పుడు ద్రవ్యోల్బణం కూడా పెరుగుతుంది. ఆర్‌బీఐ వడ్డీ రేట్లను పెంచాల్సిన పరిస్థితి వస్తుంది. దీంతో పారిశ్రామిక ప్రగతిపై నీలినీడలు కమ్ముకుంటాయి. పరోక్షంగా ఇది దేశ అభివృద్ధిని అడ్డుకుంటుంది. దీంతోపాటు డాలర్ బలపడుతున్నందున, విదేశీ మదుపర్లు దేశీయ మార్కెట్ల నుంచి పెట్టుబడులు ఉపసంహరిస్తే, ఈక్విటీ మార్కెట్లు నష్టపోతాయి. ఈ మధ్య బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు తమ హయాంలో వృద్ధిరేటు ఎక్కువ ఉందంటే తమ హయాంలోనే అని వాదులా డుకున్నాయి. కానీ జరుగుతున్న అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం, ఫలాల పంపకం ఏ రీతిన ఉన్నదో చూడడం లేదు. అభివృద్ధి అన్నది ఉద్యోగ కల్పనకు గీటురాయిగా ఉండాలి. మొత్తానికి ఇప్పట్లో ఆర్థికరంగం కోలుకునేలా కనిపించడం లేదు.

## సత్యమెప్పుడూ కఠినమే!

**(ఆధ్యాత్మికం)**

తిరుమల,సెప్టెంబర్25(ఆర్ఎన్ఎ): సత్యం కఠినంగానే ఉంటుంది. మనిషి సత్యవచస్సులోని ఆంతర్యాన్ని తెలుసుకొని ఆచరిస్తే, ఆ కఠినవచస్సు అమృతమయం అవుతుంది. వ్యసనాలకు లోనైన మనిషికి వాటి పర్యవసానం ఎలా ఉంటుందో తెలియదు. వ్యసనపరుడికి తాత్కాలికంగా లభించే ఆనందం, సుఖమే నచ్చుతాయి. అందుకే వ్యసనపరులు వ్యసనపరులతోనే సహవాసం చేస్తారు. గాడిదకు గంధం వాసన తెలియనట్లు, పందికి పరమాన్నపు రుచి తెలియనట్లే- వ్యసనపరుడికి హితవచన మహిమ తెలియదు. ఎందుకంటే అనేక వ్యసనాలకు మనిషి బానిస అవుతాడు. అలాంటివాడికి వ్యసనాలను మానుకొమ్మని చెప్పే మాటలు రుచించవు. నిప్పుల్లోకి దూకే మిడతకు ఆ నిప్పు కాల్చివేస్తుందనే సత్యం తెలియదు. అలాగే మంచివాళ్లు చెప్పే మాటలు వారి చెవులకు శూలాల్లా గుచ్చుకొంటాయి. మనిషి బాగుపడాలంటే పెద్దలపట్ల భయమైనా ఉండాలి, లేదా మంచి విషయాలపై భక్తి అయినా ఉండాలి. భయం కాని, భక్తి కాని లేని మనిషి తెగిన గాలిపటంలా ఎక్కడ పతనమవుతాడో ఎవరికీ తెలియదు. చేతులు కాలాక ఆకులు పట్టుకొన్న చందంగా, మనిషి అధోగతిపాలైన తరవాత జ్ఞానోదయమైనా- చేయగలిగిందేమీ ఉండదు. మనిషికి భాగ్యదాయక క్షణాలు ఎప్పుడో కానీ రావు. అలా వచ్చినవాటిని చక్కగా ఉపయోగించుకొనేవాడికి జీవితం ఆనంద బృందావనం అవుతుంది. ఎవరో రావాలని, ఏదో చేయాలని భ్రమలో మునిగిపోతూ కర్తవ్యాన్ని మరచే మనిషిని దేవుడు కూడా బాగుపరచలేడు.

## నాలుగవ రోజుకు నవరాత్రి ఉత్సవాలు

### భారీగా భక్తుల రాకతో స్వయంగా పర్యవేక్షించన కలెక్టర్

**విజయవాడ,సెప్టెంబర్25 :** ఇంద్రకీలాద్రిపై వరన్నవరాత్రుల సందర్భంగా రెండవ రోజు నుంచి క్రమంగా భక్తుల సంఖ్య పెరగడం ప్రారంభించింది. నాలుగవ రోజు గురువారం శ్రీ కాత్యాయనీ దేవి అలంకృత అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున ఇంద్రకీలాద్రి పర్వతానికి చేరుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న స్త్రీ శక్తి పథకం ప్రభావం వల్ల మహిళా భక్తుల సంఖ్య బాగా పెరిగింది. భక్తుల సంఖ్యను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ రియల్ టైం డేటా ఆధారంగా ఎవరికీ ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తుండటంతో పాటు- భక్తులకు అవసరమైన కనీస అవసరాలతో పాటు- మౌలిక వసతులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్నారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ, శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం కార్యనిర్వహణాధికారి శీనా నాయక్, నగర పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖర్ బాబు, నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్ఎం ధ్యానచంద్రలు అన్ని దశల్లోనూ భక్తుల అవసరాలను గమనిస్తున్నారు. ప్రధానంగా క్యూలైన్లలోని సాధారణ భక్తులకు మంచినీరు, పాలు పంపిణీతో పాటు- ఎవరైనా అనారోగ్య పరిస్థితులు ఎదుర్కొన్న సమయంలో అవసరమైన వైద్య సహాయం వంటి అంశాలతో సహా దర్శనానంతరం లడ్డు విక్రయ కేంద్రాలు, అన్న ప్రసాద స్వీకరణ కేంద్రాలలో రద్దీని తగ్గించేందుకు అవసరమైన చర్యలు ఎప్పటికప్పుడు తీసుకోవాల్సిందిగా క్షేత్రస్థాయి అధికారులను ఆదేశిస్తున్నారు. నవరాత్రి ఉత్సవాలు పూర్తయ్యేంతవరకు ప్రతి ఉద్యోగి చిత్తశుద్ధితో అమ్మవారికి సేవ చేస్తున్నామనే భక్తి భావంతో విధులు నిర్వహించాలని ఉన్నతాధికారులు తమ తమ విభాగాలకు చెందిన సిబ్బందిని ఆదేశించారు.

----------

# సీసీ సెంటర్‌ను పరిశీలించిన చంద్రబాబు

నిషేధిత పదార్థాలను తీసుకురాకుండా చర్యలు అధికారులకు సిఎం ఆదేశం

తిరుమల,సెప్టెంబర్25(ఆర్ఎన్ఎ):తిరుమలలో పీఏసీ - 5ను ప్రారంభించిన అనంతరం వైకుంఠం క్యూ కాంప్లెక్స్ లోని ఐసిసి సెంటర్ ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారు.



అనంతరం దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, మంత్రి నారా లోకేష్, రెవిన్యూ శాఖ మంత్రి సత్యప్రసాద్, టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్ తదితరులు పరిశీలించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ, శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులు వేచి ఉండే సమయాన్ని తగ్గించేలా అత్యుత్తమ విధానాన్ని అనుసరించాలని అధికారులకు సూచించారు. అంతకు ముందు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటం రెడీ అనలటిక్స్, మెషీన్ లెర్నింగ్ సాయంతో నిరీక్షణలో ఎంత మంది భక్తులు ఉన్నారో గుర్తించి అందుకు అనుగుణంగా క్యూలైన్ నిర్వహణ చేపడతామని సంబంధిత అధికారులు వివరించారు. అలాగే భక్తుల వేచి ఉండే క్యూ కాంప్లెక్సుల్లో భక్తి భావన పెంపోందించేలా ఆధ్యాత్మిక వీడియోలను, శ్రీవారి చరిత్రను ప్రదర్శించాలని సిఎం ఆదేశించారు. తిరుమల కొండపైకి నిషేధిత వస్తువులు తీసుకురాకుండా అలిపిరి వద్దే నిలువరించేలా ఈ కమాండ్ కంట్రోల్ కేంద్రం నుంచే టెక్నాలజీ సాయంతో పర్యవేక్షించాలని ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ కేంద్రానికి అనుసంధానించిన సీసీ కెమెరాల సాయంతో అలిపిరి నుంచే రద్దీ హీట్ మ్యాప్ లను గుర్తించి అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు. శ్రీవారి ఏడుకొండలు ఏడు రంగులతో గ్రీనరీ ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మానసిక ప్రశాంతత ఆలయాలలో మాత్రమే ఉంటుందని, ఆలయాల నిర్మాణాలకు, నిర్వహణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. దీంతో పాటు- టీటీడీ నిర్వహణలోని అన్ని దేవాలయాలను ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ తో అనుసంధానించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

------------

## భర్త పోరు పడలేక భార్య సూసైడ్



**ఎండపల్లి, సెప్టెంబర్ 25 చట్టం. :** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం మారేడు పల్లి గ్రామానికి చెందిన దుప్పటి రాజయ్య కూతురు మమత (31 ) కుక్కల గూడూరుకు చెందిన ఎనగందుల మల్లేష్ అనే యువకునితో 13 సంవత్సరాల క్రితం పెళ్లి కాగా బ్రతుకుతెరువుకై భీమండిలో జీవనం కొనసాగిస్తున్నారు. మమతకు మల్లేష్ వారిద్దరి మధ్య చిన్న చిన్న తగలదులు రావడంతో రెండు సంవత్సరాలు భర్తకు దూరంగా ఇద్దరి పిల్లలతో తన పుట్టినిల్లు అయినా మారేడుపల్లి లో ఉండడంతో మల్లేష్ పెద్దమనుషుల ను సాంప్రదించగా పెద్దమనుషులు మమతకు నచ్చజెప్పి రెండు నెలల క్రితం తన భర్త ఆయన మల్లేష్ తో పంపించాగా మల్లేష్ మమత పిల్లలతో భీమండికి తీసుకొని వెళ్ళాడు. అక్కడికి వెల్లిన తరువాత మల్లేష్ మృగంలా గా మారి అనుమానంతో వేధించగా మమత వేధింపులకు తట్టుకోలేక మనస్థాపానికి గురై సూసైడ్ నోట్ రాసి 23 రోజున ఇంట్లో ఎవరు లేని సమయంలో సుమారు 12 గంటల సమయంలో ఉరి వేసుకుని చనిపోయింది. మమతకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. తండ్రి దుప్పటి రాజయ్య ఇచ్చిన ఫిర్యాదు వివరాల ప్రకారం భీమండిలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం అని అక్కడి పోలీసులు తెలిపారు. అని కుటుంబ సభ్యులు తెలిపారు అంత్యక్రియలు తన సొంత గ్రామం మారేడుపల్లి లో నిర్వహించారు.

## నందిగామ స్వచ్ఛత హి సేవ, ఏక్ దిన్, ఏక్ సాత్, ఏక్ గంట కార్యక్రమం



**చట్టం న్యూస్ :** ప్రభుత్వ విప్ స్థానిక శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ఆదేశానుసారం నందిగామ నుండి మధిర వెళ్లే పెద్ద వంతెన వద్ద స్వచ్ఛత హి సేవ, ఏక్ దిన్, ఏక్ సాత్, ఏక్ గంట కార్యక్రమం కూటమి నేతలతో కలసి పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి అనంతరం మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉండాలని ప్రధాన రహదారిపై చెత్త వలన రాకపోకలు అంతరాయం కలుగుతుందని నందిగామ ను స్వచ్ఛ నందిగామ దిశగా అందరూ కలిసికట్టుగా అడుగులు వేయాలని సూచించారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి లోవరాజు, పట్టణ పార్టీ అధ్యక్షులు ఏచూరి రామకృష్ణ , శానిటరీ ఇన్స్పెక్టర్ దుర్గాప్రసాద్, కూటమి నాయకులు, శానిటేషన్ కార్యదర్శులు, మున్సిపల్ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## పురపాలక సంఘ కార్యాలయం, నందిగామ, ఆంధ్ర ప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ (ఎ.పి.సి.ఆర్.డి.ఎ) పరిధిలోని స్థానిక సంస్థలన్నింటికీ బృహత్తర ప్రణాళిక



( మాస్టర్ ప్లాన్) తయారు చేయుటకు గాను ఆర్వీ అసోసియేట్స్ అను కన్సల్టెన్సీ సంస్థకు బాధ్యతలు అప్పగించి యున్నందున, సదరు సంస్థ ప్రతినిధులచే ది.26.09.2025 అనగా శుక్రవారం ఉదయం.10 గంటలకు నందిగామ పురపాలక సంఘమునకు సంబంధించి డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ హాలు నందు సమావేశం ఏర్పాటు చేయడమైనదని, సదరు కార్యక్రమములో భాగముగా బృహత్తర ప్రణాళిక గురించి అవగాహన కల్పించుటయే కాక, సూచనలు & సలహాలు స్వీకరించబడునని, సంబంధిత కార్యక్రమమునకు గౌరవ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ & నందిగామ శాసన సభ్యురాలు శ్రీమతి తంగిరాల సౌమ్య గౌరవ మున్సిపల్ చైర్పర్సన్ శ్రీమతి మండవ కృష్ణకుమారి మరియు గౌరవ కౌన్సిల్ సభ్యులు పాల్గొనుచున్న నేపథ్యంలో, నందిగామ పట్టణ పరిధిలోని స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పాత్రికేయులు చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు & నిర్మాణ రంగ ప్రతినిధులు తప్పనిసరిగా పాల్గొని సదరు కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా నందిగామ మున్సిపల్ కమీషనర్ జి. లోవరాజు ఒక ప్రకటనలో కోరారు.

## గ్రూప్-1 విజేతలకు 27న నియామకపత్రాలు

**సిఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందచేత**
**సిఎస్ రామకృష్ణారావు వెల్లడి**

**హైదరాబాద్,సెప్టెంబర్25 :** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఎంపికైన గ్రూప్ -1 అభ్యర్థులకు ఈనెల 27న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిచే నియామక పత్రాలు అందించనున్నట్టు- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు వెల్లడించారు. శనివారం సాయంత్రం శిల్పకళా వేదికలో నిర్వహించనున్న కార్యక్రమం ఏర్పాట్లపై సంబంధిత ఉన్నత అధికారులతో సి.ఎస్. టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రూప్-1 ద్వారా ఎంపి-కై-న 563 మంది అభ్యర్థులకు అపాయిం-టె-÷-మంట్ ఆర్డర్లు అందిస్తారని సిఎస్ తెలిపారు. దాదాపు 18 శాఖలకు చెందిన అభ్యర్థులు ఉన్నారు. ఈ కార్యక్రమానికి గౌరవ రాష్ట్ర మంత్రులందరినీ కూడా ఆహ్వానిస్తున్నట్టు- సి.ఎస్ తెలిపారు. ఎంపి-కై-న అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన కార్యక్రమం రేపటిలోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి ఒక్కొక్క అభ్యర్థికి చెందిన ఇద్దరు కుటుంబ సభ్యులను అనుమతించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ నియామకాల్లో అత్యధికంగా, రెవిన్యూ, హోం, పంచాయతీరాజ్ శాఖలకు చెందిన వారే అధికంగా ఉన్నందున, రెవిన్యూ, హోం, జిఎడి కార్యదర్శులు ఈ కార్యక్రమ నిర్వహణలో సమన్వయంతో ఏర్పాట్లు- పూర్తి చేయాలని సి.ఎస్. ఆదేశించారు.

## అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం కృషి

**పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**




**భూదాన్ పోచంపల్లి బీసెప్టెంబర్ 25 (చట్టం ప్రతినిధి ) :** అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు . మండల పరిధిలోని జలాల్పురం మెహర్ నగర్, గోస్కొండ , రామలింగంపల్లి ,గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకు కృషి చేస్తామన్నారు. మెహర్ నగర్ గ్రామ%శీ%లో ఇటీవల వరదలకు దెబ్బతిన్న రహదారిని పరిశీలించారు. రామలింగంపల్లిలో ఏర్పాటు చేసిన నీటి శుద్ధి కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం పట్టణ కేంద్రంలోని పురపాలిక సంఘం కార్యాలయంలో సీఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు . ఈ కార్యక్రమంలో పురపాలక కమిషనర్ అంజన్ రెడ్డి, ఎంపీడీవో భాస్కర్ , తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి ,తడక వెంకటేశం ,పాక మల్లేశం ,సామ మధుసూదన్ రెడ్డి, సామ మోహన్ రెడ్డి ,గోరంటి శ్రీనివాస్ రెడ్డి ,మన్నె వెంకట్ రెడ్డి, అంబరీష్ రెడ్డి ,ఏర్పుల శ్రీనివాస్ పాల్గొన్నారు.



## కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే న్యాయవాదుల రక్షణ చట్టం తేవాలి...

**సీనియర్ న్యాయవాది జిల్లా రమణారావు డిమాండ్**




**హైద్రాబాద్ సెప్టెంబర్ 25(చట్టం) :** తెలంగాణ జూనియర్ అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జక్కుల వంశీకృష్ణ ఆద్వర్యంలో ఇందిరాపార్క్ ధర్నచౌక్ వద్ద గురువారం నిర్వహించిన న్యాయవాదుల దీక్షా కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆర్.కృష్ణయ్య, మాజీ రాజ్యసభ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వి.హనుమంతరావు,రిటైర్డ్ జస్టిస్ చంద్రకుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రంగారెడ్డి జిల్లా కోర్ట్ సీనియర్ న్యాయవాది జిల్లా రమణారావు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అడ్వకేట్ ప్రొటెక్షన్ బిల్లును చట్ట సభల్లో ప్రవేశపెట్టి వెంటనే రక్షణ చట్టం కల్పించాలని డిమాండ్ చేశారు. జూనియర్ న్యాయవాదులకు పదిహేను వేలు స్టైపెండ్ ఇవ్వాలని,41-%ూ% సీఆర్పీసి - 35 (3) బిఎన్ఎస్ఎస్ అమెండ్ చేయాలని అన్నారు. న్యూ హెల్త్ ఇన్సూరెన్స్ కార్డ్స్ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు,ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## అమ్మవారికి వేడుకగా కుంకుమార్చనలు

**శరన్నవరాత్రి వేళ భారీతా తరలివచ్చిన మహిళలు**

**విజయవాడ,సెప్టెంబర్25 :** హిరణ్యవర్ణాం హరిణీమ్ అంటూ అమ్మవారిని భక్తులు విశేషంగా అర్చిస్తున్నారు. దసరా నవరాత్రుల వేళ బెజవాడ దుర్గమ్మకు పద్మప్రియే, పద్మినీ పద్మ హస్తే, పద్మాలయే అంటూ పూజలు చేస్తున్నారు. దుర్గమ్మ అనుగ్రహం కోసం కుంకుమార్చనలు, లలితా సహస్రనామ పారాయణాలు చేస్తున్నారు. బెజవాడ కనకదుర్గమ్మకు పసుపు-కుంకుమలంటే ఎంతో ప్రీతికరం... అందుకే అమ్మవారి ఆరాధనలు, కుంకుమ పూజలకు ఎంతో విశిష్టత ఉంది... ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన దుర్గమ్మ సన్నిధిలో అనునిత్యం కుంకుమ పూజలు జరుగుతునే ఉంటాయి....దసరా ఉత్సవాల్లో మరింత విశేషంగా ఈ పూజలు ఏర్పాటు- చేశారు. ప్రతిరోజు బృందాలుగా సామూహిక కుంకుమార్చనలు నిర్వహిస్తున్నారు. మహామండపం ఆరో అంతస్తులో ఆలయ అర్చకస్వాములు ఉభయదాతలతో కుంకుమార్చనలు చేయించారు. భక్తులు విశేష సంఖ్యలో కుంకుమ పూజలకు తరలి రావడంతో దేవస్థాన అధికారులు పూజలకు ఏర్పాట్లు- చేశారు. అమ్మవారి ప్రీత్యర్థం భక్తులు కుంకుమ పూజలు భక్తి ప్రపత్తులతో నిర్వహించారు. మహా మండపం ఆరో అంతస్తులో ఉభయ దాతలు పాల్గొని కుంకుమార్చన నిర్వహించారు. సౌభాగ్య ప్రధాయిని అయిన అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించడం వల్ల మహిళలు ఆజన్మాంతం సకల సౌఖ్యాలతో దీర్ఘ సుమంగళిగా వర్థిల్లుతారని వేద పండితులు వివరించారు. పెద్దసంఖ్యలో ఉభయదాతలతో పాటు తమ భక్తప్రపత్తులు చాటుకున్నారు.. కుంకుమార్చనలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

# డబల్ బెడ్ రూములు సాధించాలంటే పోరాటమే శరణ్యం...

- సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బందు సాయిలు...
- సెప్టెంబర్ 27 తొర్రూరు ఆర్డీవో ఆఫీస్ ముట్టడిని జయప్రదం చేయండి.



**తొర్రూరు,సెప్టెంబర్ 25 (చట్టం న్యూస్) :** అర్హులందరికీ డబల్ బెడ్ రూమ్ లు సాధించాలంటే పోరాటమే శరణ్యమని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బందు సాయిలు అన్నారు. గురువారం తోరూర్ పట్టణ కేంద్రంలో గోపాలగిరి రోడ్డులో నిర్మాణం పూర్తి అయి ఉన్న డబల్ బెడ్ రూమ్ ల దగ్గర లబ్ధిదారుతో పార్టీ తోరూర్ పట్టణ కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బందు సాయిలు మాట్లాడుతూ, తొర్రూరు మున్సిపాలిటీ కేంద్రంలో 284 ఇండ్లు కట్టి పూర్తయి నాలుగు సంవత్సరాలు అయినప్పటికీ కూడా గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం పంచకపోవడం విచారకరమని వారు అన్నారు. ఎన్నికల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్ వన్, ఎల్ టు లబ్ధిదారులను సర్వే చేయించి, గుర్తించి ఆన్లైన్లో ఎంటర్ చేయడం జరిగింది. అందులో నుండే లబ్ధిదారులను గుర్తించి లబ్ధిదారులకు కట్టినటువంటి ఇండ్లను పంచడం పెద్ద సమస్య కాదు. కానీ ముందు ఎల్టు లిస్టు పూర్తి చేసి తర్వాత ఎల్ వన్ లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంచుతామని ఈమధ్య ప్రజాప్రతినిధులు అధికారులు కొత్త ముచ్చట్లు చెబుతున్నారు. ఇది సరైన పద్ధతి కాదని వారు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంచుతామని ఇచ్చిన హామీ నీటి మూటలుగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు పేదలకు డబుల్ బెడ్ రూమ్ కట్టిన ఇండ్లను వెంటనే పంచుతామని ఇచ్చిన హామీని పాలకులు నిలబెట్టుకోవాలని వారి సందర్భంగా గుర్తుకు చేశారు.ప్రజా పాలనలో సర్వే ప్రకారం ఎల్1 లిస్టులో ఉన్న లబ్ధిదారులను గుర్తించి వారందరికీ పూర్తయినటువంటి డబల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పంపిణీ చేయాలని వారు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా లబ్ధిదారులందరిని కలుపుకొని కాంగ్రెస్ ప్రభుత్వం పై సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పోరాటరాలకు రంగం సిద్ధమవుతుందని వారి సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తొర్రూర్ లో కట్టి పూర్తయినటువంటి డబల్ బెడ్ రూమ్ లు కోట్ల రూపాయల ప్రజాధనం వృధాగా పోతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. నిర్మాణం పూర్తయిన ఇండ్లను పేదలకు పంచితే లబ్ధిదారులకు న్యాయం జరుగుతుందని వారు ఈ సందర్భంగా అన్నారు. ఇప్పటికైనా పాలకుర్తి శాసన సభ్యురాలు, మండల అధికారులు, ముందుకు వచ్చి డబల్ బెడ్ రూమ్ ల పై లబ్ధిదారులకు స్పష్టమైన హామీని ఇవ్వకుంటే సెప్టెంబర్ 27వ తేదీ శనివారం రోజున తొర్రూర్ లో ఆర్డీవో కార్యాలయం ముందు లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులతో సహా వచ్చి ఆర్డీవో కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, ఎండి యాకూబ్, మండల కమిటీ సభ్యులు జమ్మల శ్రీను, మార్క సాంబయ్య, డోనక దుర్గయ్య, తిమ్మిడి రవి, బొల్లం మమత, మల్లయ్య ,సాయిలు, ధర్మయ్య, నాగరాజు, వరలక్ష్మి ,శోభ, షమీనా, శ్రీలత, భవాని, అమీనా,పద్మ, నాగమణి, సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

# పసుపుపచ్చ రంగు కాత్యాయిని అమ్మవారికి ఎంతో సంతోషం .. ఆనందం.శుభ ప్రదం

## తంగిరాలసౌమ్య

**దసరా ఉత్సవాల్లో భాగంగా 4 రోజు కాత్యాయిని దేవి అవతారం.**



మహిళా మంత్రులు, ఎమ్మెల్యేలంతా పసుపు రంగు దుస్తులు ధరించి అసెంబ్లీకి హాజరు. దేవి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా నాలుగవ రోజు శ్రీ కాత్యాయనీ దేవి ఆరాధన సందర్భంగా రాష్ట్ర మహిళా ప్రజా ప్రతినిధులందరూ గురువారం పసుపు రంగు దుస్తులను ధరించి అసెంబ్లీకి హాజరయ్యారు. నవరాత్రి వేడుకల్లో భాగంగా పసుపు రంగు దుస్తులు ధరించడం వల్ల సంతోషం, ఆనందం, శుభం లభిస్తాయని మన పూర్వీకులు చెప్పిన మాటలను ఇప్పటి మహిళా ఎమ్మెల్యేలు అక్షరాల పాటించించారు. శరన్నవరాత్రులు సందర్భంగా నిత్యం అమ్మ వారికి ఇష్టమైన రంగుల్లోనే మహిళా మంత్రులు సవితా ,గుమ్మడి సంధ్యారాణి ,ఎమ్మెల్యేలు పల్లె సింధూర రెడ్డి పరిటాల సునీత బండారు శ్రావణి మిర్యాల శిరీష దేవి, ,గల్లా మాధవి, రెడ్డప్పగారి మాధవి ,భూమా అఖిలప్రియ ,అదితి విజయలక్ష్మి ,నాగ మాధవి ,గౌతు శిరీష,దివ్య ,గౌతుచరిత ,చౌడేశ్వరితో పాటు ప్రభుత్వవిప్ తంగిరాల సౌమ్య,పసుపు రంగు దుస్తులు ధరించి అసెంబ్లీ కి రావడం అందరిని ఆకట్టుకుంది.

**చిలప్ చెడ్. మండల్ ప్రతినిధి. సెప్టెంబర్ 25 (చట్టం)న్యూస్ :** రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాల వల్ల సింగూర్ డ్యాం నీటిమట్టం పెరగడం వల్ల నీటిని విడుదల చేయడం జరిగింది .మంజీరా నది ప్రవాహ పరిసర ప్రాంతంలోని ప్రజలు, జంతుకాపర్లు, మత్స్యకారులు వ్యవసాయదారులు అదేవిధంగా వాహనదారులు నది ప్రవాహాన్ని వీక్షించే ముందు చాలా అప్రమత్తంగా ఉండాలని అధికారులు ఆదేశాలు ఇచ్చారు.



----------

# వంద పడకల హాస్పిటల్ పై పట్టింపులేని ప్రజాప్రతినిధులు...

**సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి.**



**తొర్రూర్, సెప్టెంబర్ 25 (చట్టం న్యూస్) :** డివిజన్ కేంద్రమైన తొర్రూరులో పేద ప్రజానీకానికి అందుబాటులో ఉచిత వైద్యం కై వంద పడకల హాస్పిటల్ నిర్మిస్తున్నామని చెప్పిన మాటలు నీటిపై రాతలేనా అని సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. నేడు తొర్రూరులోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 18 నెలల నుండి.. వంద పడకల హాస్పిటల్ స్థల సేకరణ పూర్తికావడం లేదనీ అందుకు చిత్తశుద్ధి లేకపోవటమే ప్రధాన కారణమని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో మాటలతో మభ్యపరిచి కాలం గడిపిన విధంగానే నేటి ప్రభుత్వం ముఖ్యంగా పాలకుర్తి ఎమ్మెల్యే శ్రీమతి మామిడాల యశస్విని రెడ్డి, వరంగల్ పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి కడియం కావ్య లు పట్టించుకోవడం లేదన్నారు. ప్రజాపాలన అంటూ అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు లో ఘోరంగా విఫలమైనదని అన్నారు.తొర్రూర్ అఖిల పక్షం ఆధ్వర్యంలో దశలవారి ఆందోళన చేస్తే...అన్ని డిమాండ్లను పరిష్కారం చేస్తానని ఇచ్చిన హామీలు అమలు ఎక్కడ అని రవి ప్రశ్న వేశారు. ఇతర ప్రాంతాలలో మనతో సాంక్షన్ అయిన హాస్పిటల్స్ నిర్మాణం ప్రారంభ దశకు వచ్చిన తొర్రూరులో హాస్పటల్ శంకుస్థాపన జరగకపోవడం బాధ్యతారహిత్యమని ఆయన అన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ నుండి రావలసిన డాక్టర్స్ ఇతర సిబ్బంది పరికరాలు అందుబాటులో ఉన్న అవి నిరుపయోగంగా మారినాయని అన్నారు. ఇలానే మరి కొంతకాలం కాలయాపన జరిగితే మంజూరైన నిధులు కూడా పోతాయి అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తొర్రూరు డివిజన్ పరిధిలో దళిత గిరిజన బడుగు బలహీన వర్గాల ప్రజలు ఉచిత వైద్యం కోసం ఎదురుచూస్తూ కాలం గడుపుతున్నారని అన్నారు. వైద్య%శీ% కోసం సుదూర ప్రాంతాలకు పోయి కార్పొరేట్ హాస్పిటల్స్ లో వైద్యం చేయించుకోలేక అప్పుల పాలవుతున్న పేదల పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని యుద్ధ ప్రాతిపదికన హాస్పిటల్ నిర్మాణ పనులు ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. లేదంటే మరోసారి ఆందోళన బాట పట్టక తప్పదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న, డివిజన్ నాయకులు జక్కుల యాకయ్య, సిగ్గం యాకయ్య, రైతు సంఘం నాయకులు దొడ్డ కేశవులు పాల్గొన్నారు.

# ఆత్మ నిర్భయ భారత్‌లో భాగంగా మీటింగ్



25-9-2025వ తేదీ విజయవాడలోని మెట్రో పాలిటిన్ హెూటల్ నందు దీన్ దయాళ్ ఉపాధ్యాయ గారి జయంతి సందర్భంగా ఆత్మ నిర్భయ భారత్‌లో భాగంగా మీటింగ్ జరిగినది ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ గారు ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ గారు ముఖ్య అతిథిగా వక్త సీనియర్ జర్నలిస్టు రాక సుధాకర్ గారు పకృతి వ్యవసాయం రాష్ట్ర అధ్యక్షులు ముప్పవరపు మురళీకృష్ణ గారు పాల్గొనడం జరిగినది ఈ కార్యక్రమంలో నందిగామ భారతీయ జనతా పార్టీ ఇన్చార్జి మాదాల రమేష్ గారు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి పోరుగొండి నరసింహారావు చందర్లపాడు మండల అధ్యక్షులు గుత్తా బాలకృష్ణ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఎస్కే సైదా గారు పాల్గొనడం జరిగింది.

# ఆదర్శనగర్ అంగన్వాడీ కేంద్రంలో పోషణామ కార్యక్రమం






పోషణ మాసోత్సవాలలో భాగంగా ది.25- 9 -2025న ఆదర్శనగర్ అంగన్వాడీ కేంద్రంలో పోషణామ కార్యక్రమంలో ఆరోగ్యకరమైన జీవనశైలి మరియు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు గురించి M. కరుణ కుమారి (నందిగామ సూపర్వైజర్) గర్భవతులు, బాలింతలు, పిల్లలకు,బెన్ఫిషియర్స్ కి మరియు ఏరియా ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో ఉబకాయం ఎందువలన వస్తుంది.ఉబకాయం అంటే అధిక బరువు, అసలు ఈ అధిక బరువు ఎందువలన పెరుగుతుంది అనే దాని గురించి వివరించారు. బయట దొరికేటువంటి ఫాస్ట్ ఫుడ్స్, చిప్స్,కూల్ డ్రింక్స్ తాగటం వలన మనకి వెంటనే బరువు పెరిగే అవకాశం ఉంది. అధిక బరువు పెరగటం వలన ఉబకాయం వలన గుండె సంబంధిత సమస్యలు మరియు అనేక ఆనారోగ్య సమస్యలు తలెత్తుతాయని ఆ గర్భిణీ బాలింతలు, గర్భం సమయంలో మంచి ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలి అని చెప్పేసి, సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి గర్భిణీలు, బాలింతలు, పిల్లలు, మరియు పురుషులు హాజరయ్యి ప్రోగ్రాం ని విజయవంతం చేశారు.

# విద్యుత్ షాక్ తో రైతు వీరయ్య మృతి...



**తొర్రూరు, సెప్టెంబర్ 25 (చట్టం న్యూస :** మండలంలోని హరిపిరాల గ్రామానికి చెందిన రైతు తల్లారి వీరయ్య గురువారం ప్రమాదవశత్తు విద్యుత్ షాక్ తో మృతి చెందారు. స్థానికుల కథనం ప్రకారం తనకు ఉన్న పశువుల కోసం వ్యవసాయ బావి వద్ద గడ్డి కోస్తుండగా విద్యుత్ వైర్లను గమనించకుండా కొడవలితో గడ్డి కోస్తున్న క్రమంలో వైర్లు ప్రమాదవశాత్తు తగిలి వీరయ్య అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడికి భార్య లక్ష్మి తో పాటు ఇద్దరు కుమారులు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. నిరుపేద రైతు వీరయ్య కుటుంబాన్ని ప్రభుత్వము ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# కాత్యాయని గా కొలువుతీరిన మరుభూమి దుర్గమ్మ



**ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం సెప్టెంబర్ 25 చట్టం న్యూస్ :** ఆగిరిపల్లి వరాహ పుష్కరిణి(మెట్ల కోనేరు) వద్ద మరూ భూమిలో స్వయంభుగా వెలిసిన దుర్గమ్మ కాత్యాయని రూపంలో భక్తులకు కనువిందు చేశారు .ఊరికి దూరంగా ప్రశాంత వాతావరణంలో దాతల సహకారంతో భక్తుల పూజలు అందుకుంటున్న దుర్గమ్మ గురువారం కాత్యాయని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం పూజ అనంతరం తీర్థ ప్రసాద వినియోగాలు మరియు మధ్యాహ్నం హెూమం జరిపి భక్తులకు అన్న వితరణ చేశారు .దేవస్థానం ఆధ్వర్యంలో నడిచే ఈ దుర్గమును కొలిస్తే కోరిన కోరికలు తీరుతాయని ప్రధాన అర్చకులు దేవునిపల్లి శ్రీనివాస్ తెలిపారు.

# చేనేత సహకార సర్వసభ్య సమావేశానికి

## ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ఆహ్వానం



**భూదాన్ పోచంపల్లి బీ సెప్టెంబర్ 24 (చట్టం ప్రతినిధి) :** ఈనెల 27న చేనేత సహకార సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే నివాస కార్యాలయంలో బుధవారం పిఐసి చైర్మన్ కమిటీ భారత వాసుదేవ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి సర్వసభ్య సమావేశానికి రావాలని ఆహ్వాన పత్రాన్ని అందించారు . కార్యక్రమంలో చేనేత రాష్ట్ర నాయకులు తడక వెంకటేశ్వర్లు పిఐసి కమిటీ సభ్యులు సూరపల్లి శ్రీనివాస్ , గంజి అంజయ్య, సీతా చక్రపాణి తదితరులు ఉన్నారు.

# స్వచ్ఛత హి సేవ, ఏక్ దిన్, ఏక్ సాత్, ఏక్ గంట కార్యక్రమం







కిసర అంగన్వాడీ కేద్రం లో పరిసరాల శుభ్రతా కారిక్రమానికి సూపర్ వైజర్ షైక్ కరీమా హాజరు ఐ న సందర్బంగా పరిసరాల శు భ్రతతో పాటు ఇంటిని కూడా శుభ్రంగా ఉంచుకోవాలని సూపర్ వైజర్ కరీమా అన్నారు. పరిసరాలల్లో నీరు నిల్వ ఉండే తాగిన కొబ్బరి బొండాలు, కార్, సైకిల్, బైక్ టైర్లు లేకుండా చూడాలాని గడ్డి పిచ్చిమొక్కలు పరిసరాలలో లేకుండా ఎప్పటికి అప్పుడు పీకి శుభ్రం గా ఉండటం వలన దోమలు నిర్మూలన జరుగుతుంది అని దానివలన రోగాలు ప్రబల కుండా ఉంటుంది అని అన్నారు ఈ కార్యక్రమం లో తల్లులు, అంగన్వాడీ కార్యకర్త లు పాల్గొన్నారు.

# అల్పపీడన ప్రభావంతో మళ్లీ వర్షాలు

**రాగల ఐదురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు**

**హైదరాబాద్ వాతావరణకేంద్రం హెచ్చరిక**

**ములుగు జిల్లాలో ఎడతెరిపి లేకుండా వాన**


**హైదరాబాద్,సెప్టెంబర్25** :తెలంగాణలో రాగల ఐదురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈశాన్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కొనసాగుతుందని.. దానికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం సగటున సముద్రమట్టానికి 5.8 కిలోమీటర్ల వరకు విస్తరించిందని ఉందని పేర్కొంది. రాగల 24గంటల్లో పశ్చిమ-వాయువ్య దిశగా వాయువ్య బంగాళాఖాతం వైపు కదిలే అవకాశం ఉందని తెలిపింది. తూర్పు-మధ్య దానికి ఆనుకొని ఉన్న ఉత్తర బంగాళాఖాతం మీదుగా మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. 26వ తేదీ వరకు పశ్చిమ-మధ్య బంగాళాఖాతం, దక్షిణ ఒడిశా-ఉత్తరాంధ్ర తీర ప్రాంతాల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని పేర్కొంది.27వ తేదీ నాటికి తీరం దాటే అవకాశం ఉందని తెలిపింది. ఏపీ, తెలంగాణ మీదుగా సముద్రమట్టానికి ఉపరితల ఆవర్తనం కొనసాగుతుందని పేర్కొంది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో భారీ వర్షాలు పడే సూచనలున్నాయని వివరించింది. శు క్రవారం నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

# నందిగామలో స్వచ్ఛ ఉత్సవ్ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మొక్క నాటి పరిశుభ్రతా సందేశం..



**నందిగామ, సెప్టెంబర్ 25, 2025:** స్వచ్ఛ భారత్ మిషన్ లో భాగంగా 'స్వచ్ఛ ఉత్సవ్' కార్యక్రమాన్ని గురువారం నాడు నందిగామ పట్టణంలోని మధిర ఆర్చి రోడ్‌పై నున్న చిన్న బ్రిడ్జి వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొని, మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రతలపై సందేశం ఇచ్చారు. స్వచ్ఛ ఉత్సవ్ ప్రజల్లో అవగాహన కల్పించడం లక్ష్యంగా జరిగింది. మున్సిపల్ చైర్పర్సన్ మండవ కృష్ణకుమారి,కూటమి నేతలు, స్థానిక ప్రజలు,మున్సిపల్ అధికారులు,యువత హాజరై, బ్రిడ్జి పరిసరాల్లో శుభ్రతా కార్యకలాపాలు చేపట్టారు. ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య స్వచ్ఛతలో భాగంగా మొక్కను నాటారు. తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, "స్వచ్ఛత మన జీవితంలో అంతర్భాగం కావాలి మనమంతా కలిసి పర్యావరణాన్ని కాపాడుకుందాం.మొక్కలు నాటడం ద్వారా ఆక్సిజన్ సమృద్ధి పెంచి, భవిష్యత్ తరాలకు మంచి వాతావరణాన్ని అందిద్దాం" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ లక్ష్యాలకు అనుగుణంగా జరిగిందని, ఇలాంటి ఉద్యమాలు ప్రతి గ్రామం, పట్టణంలో నిర్వహించాలని ఆమె సూచించారు.


## జీవన కెరటాలు



పరమాత్ముని ఆనతితో
పుడమి పై పుట్టినది మొదలు
ధరణి లో కలిసేవరకు మానవ జీవితం
మాహా సాగరమే
ఉవ్వెత్తున లేచి పడే కెరటాలు
కడలి ఒడ్డుకు చేరి శాంతించి నట్లే
సముద్ర నడిగర్భంలో కెరటాలు లేక
నిశ్చలంగా ఉన్నా
లోతైన సంద్రంలో మెరిసే ముత్యాలతో బాటు
విషపు చిమ్మే సముద్ర సర్పాలు ఉన్నట్లే
బాల్యంలో అమ్మ నాన్నల ఆప్యాయత అనురాగాలు కొందరికి
అనాధులుగా దిక్కులేని వారిగా పుట్టి అగచాట్లు మరికొందరికి
చదువుకున్న సంస్కారంలేని మనుషులు కొందరైతే
చదువు లేక పోయినా ఆప్యాయతతో మానవత్వం చూపే మరికొందరు
జీవనయానంలో అనుకోలేనివి జరిగినపుడు దుఃఖం
అనుకున్నవి జరిగితే సంతోషం
శ్రీ కృష్ణ పరమాత్మ గీతలో చెప్పినట్లు
శీతోష్ణ సుఖదుఃఖేషు
తథా మానవ మానయో అన్నది పాటించి
స్థితప్రజ్ఞతకు దర్పణంలా ఉండి
'శరీరం బుద్బుధమని'
కానున్నది గాక మానదని
ఆది శంకరులు చెప్పినట్లు
భవ భవ సాగరమే జీవితమని
యుక్తాయుక్త విచక్షణతో జీవన సాగరరాన్ని దాటిన
మానవజన్మ సార్ధకత చెందును.....!!

కవిమిత్ర, సాహిత్యరత్న
ఆచార్య అయ్యలసోమయాజుల ప్రసాద్.
(పుష్యమి)
హైదరాబాద్

## పిల్లలు దేవులు చల్లనివారు,,,,!!



అల్లుకుపోయిన పచ్చని చెట్లు
వీచే చల్ల చల్లని గాలులలో
కళ్ళాకపటం తెలియని పసిపిల్లలు
ఆటపాటలలో మైమరచిన ఉల్లాసం
పసిపిల్లలు దైవం ప్రతిరూపాలు
పాల లాంటి స్వచ్ఛమైన మనస్సులు
హృదయాలు వికసించిన మల్లియలు
ప్రకృతి ఒడిలో కేరింతల ఆనందంతో గంతులు
బాలబాలికలు ఏబేదం తెలియని స్వచ్ఛమైన మనస్సులు
పిల్లల ఉల్లాసంలో కూసింతైనా లేని పెద్దలు
పసిపిల్లల కళ్ళల్లో పాలనురగల స్వచ్ఛత
అమ్మ నాన్నలను అపురూపంగా పిలిచే పాలపలుకులు
ఆటలాడు పసిపిల్లలు అవనీ తనయులు
పచ్చని ప్రకృతి దిద్దుకున్న ఆకుపచ్చని అందాలలో
సూర్యబింబం లేత కిరణాల్లో బోసినవ్వుల పసిపిల్లలు
ఆడుకునే ఆటలు అవనికి వెలుగుల చేమంతులు
ముద్దుముద్దు పలుకులు ముచ్చటగొలుపు ఊసులు
బహుదానందం బాల్యం ఆటపాటల అలరింతల్లో
పక్కనే పూలమొక్కలన్నీ తలలూపుతూ
మీగడతరగల బాలల పలుకుల్లో చూసే కళు
ౢ పూవులు
రంగు రంగుల ఇంద్రధనస్సు ఆ అల్లరి ఆటలు
ఈ పెద్దలకు ఎప్పుడు బుద్ధివచ్చును
కల్మష భూయిష్టం వయస్సు పెరిగిన పెద్దల మనస్సులు
తమ ఇంట్లోనే దైవం తిరుగును బోసినవ్వుల పసిపిల్లలుంటే
నేర్చుకోండి పెద్దలు కలిసిమెలిసి ఆడుకునే పిల్లల చూసి
ఈ నయవంచనలు మోసాలు విద్వేషాలు మరచిపోవోయ్
పసిపిల్లల్లా స్వచ్ఛమైన ఆనందంతో
స్నేహాభావం సహోదరత్వంతో మెలగాలోయ్
ఈర్ష్య ద్వేషాలేందుకోయ్ దైవస్వరూపులు పసిపిల్లల చూడు
ముచ్చటేయు పిల్లలతో కాసేపు గడిపితే
నీ మురికి జీవితం సమసిపోవు పిల్లలతో ఆటలాడితే,,,,,!!

అపరాజిత్
సూర్యాపేట



## ఎక్కడ చూసినా కృత్రిమమే




సహజత్వం వదిలి కృత్రిమాల కోసం ఎగబడుతున్నాం
అమ్మ అన్న కమ్మని పిలుపు మర్చిపోతున్నాం
పుడమి తల్లి గర్భంలో విష పదార్థాలు నింపుతున్నాం
అసలేదో నకిలీ ఏదో తేల్చుకోలేక పోతున్నాం
సేంద్రియ ఎరువులు వాడక రసాయన ఎరువుల కొరకే పరుగులు పెడుతున్నాం
పక్వానికి రాకుండానే పండపెట్టేస్తున్నాం
సారం లేని ఆహారం తింటూ బ్రతికేస్తున్నాం
ఒంటినిండా రోగాలను నింపుకొని వైద్యశాలకు పరిగెత్తుతున్నాం
సాంకేతికత పెరిగి కష్టపడే గుణం తరిగి సుఖానికి అలవాటుపడుతున్నాం
పాటలు పాడాలంటే కూడా యంత్రాలతోనే పాడిస్తున్నాం
చెట్లన్నంటిని కొట్టివేసి కృత్రిమ గాలినే పిలుస్తున్నాం
ప్రాణవాయువు అన్నది లేక ఇబ్బంది పడుతున్నాం
వర్షం కోసం మేఘాల మీద రసాయనాలు చల్లి కురిపించుకుంటున్నాం
పచ్చని చెట్లు ప్రగతి అన్నది మర్చిపోతున్నాం
పిల్లల్ని కనాలన్నా వేరే వాళ్ళ కడుపులో పెంచుతున్నాం
అందం తరిగిపోతుందని కల్తీ పాలనే తాగిస్తున్నాం
సహజ సిద్ధంగా లభించే వాటిని కాకుండా రసాయనాలని పూసుకుంటున్నాం
తొందరపడి ముందే కూసినట్లు కృత్రిమ మందులు ఇచ్చి బలం లేని ఆహారం తింటున్నాం
హడావుడి జీవితం అంటూ తెచ్చి పెట్టుకున్న నవ్వుతో కృత్రిమంగానే బ్రతికేస్తున్నాం
సహజ సిద్ధమైన మాటలు కాకుండా ఏదున్నా చరవాణిలోనే మాట్లాడుకుంటున్నాం
కృత్రిమలకు అలవాటు పడి ప్రకృతినే మర్చిపోతున్నాం

పేరు:- డాక్టర్ రవీంద్రబాబు అరవా
ఊరు:- హైదరాబాద్



## సరదాల దసరా



వచ్చె నవనవోన్మేషంగ సరదా తెచ్చే దసరా,
వరుసగ నవ దుర్గల రూపున గౌరి యిచ్చు ఆసరా,

ఇండ్ల లోగిల్లలో మనోహరమైన ముగ్గులు,
ఇంతుల మోములలో మెరిసెడి నునుసిగ్గులు,

దుర్గమ్మ అసురులపై జయము సాధించిన పండుగ,
దుష్ప్రవర్తనపై జనుల మంచితనము పొందెను నిండుగ,

రాముడు దశకంఠుని జయించిన సుదినము,
రాగ ద్వేషములను జనులు సాధించిన ఘన సాధనము,

అమ్మవారికి ఆనంద మిచ్చెడి దసరా ఉత్సవము,
అనుభూతులకు ఆరోహణమైన అద్భుత సంబరము,

గత కాలపు కష్టాలను తొలగించు పర్వము,
కనుకనే దసరా పండుగ అంటే భక్తులకు గర్వము,


భారతీయులకు వన్నె తెచ్చిన పర్వరాజము,
భాషాబేధము లేక జనులు జరుపుకొనెడి సంబరము,

ఉరుకు పరుగులతో వచ్చు నవరాత్రి పర్వము,
ఉత్సాహము నిచ్చెడి నవదుర్గల సోయగము,

మరచిపోదాం కష్టాల మయమైన గతం,
మనసార పలుకుదాం దసరాకు స్వాగతం!!

డాక్టర్ కురవి వేంకట కృష్ణ శాస్త్రి

## ఆరంభ శూరత్వమా?



ఏమంటున్నారు! ఏమంటున్నారు!
ఆంధ్రులది ఆరంభ శూరత్వమా!
హత విధీ ఎంత మాట! ఎంత మాట!
చరిత్ర ఎరుగని వారు అన్నారే బో!
వినుటయా! విని వూరకుండుటయా!

పలనాటి బాలచంద్రుని పరాక్రమము
ఆరంభ శూరత్వమా?
చాపకూటి బ్రహ్మ నాయుని రాజనీతి
ఆరంభ శూరత్వమా?
వీరనారి రుద్రమ దేవి అచంచల ధీశక్తి
ఆరంభ శూరత్వమా?
ఆది కవి నన్నయ్య కృత భారత ఆంధ్రీకరణ
ఆరంభ శూరత్వమా?
మనుమసిద్ధి ఆస్థాన కవి తిక్కన్న వాక్పటిమ
ఆరంభ శూరత్వమా?

మొన్నటికి మొన్న దేశ స్వేచ్ఛకు ప్రాణాలొడ్డిన
విప్లవాగ్ని అల్లూరిది ఆరంభ శూరత్వమా?
నిన్నటికి నిన్న తూటాకు ఎదురునిల్చిన ఆంధ్ర
కేసరిది ఆరంభ శూరత్వమా?
విశాలాంధ్ర కోసం అమరజీవి ప్రాణ త్యాగం
ఆరంభ శూరత్వమా?
కందుకూరి,గురజాడ సాహితీ కృషి, జనావళి
మేలుకొలుపు ఆరంభ శూరత్వమా?

కన్నులు వుండియు కనలేని కబోధులు ఎటుల
కనగలరు ఆంధ్రుల శౌర్య ప్రతాపములు?

ఎవరికీ తీసి కట్టు కాదు ఆంధ్రమాత బిడ్డలు!
మీసము మెలివేసి పరిపంథుల ఆట కట్టించగలరు!
తెలుగు వారి పౌరుషాగ్ని త్రినేత్రుని భ్రుకుటి జ్వాల!
లేప వద్దు నిదురిస్తున్న సింహాన్ని, లేచిందా ఒక్కసారి!
ఆంధ్రులు ఆరంభ శూరులన్న వారి చిరునామా
గల్లంతు! తస్మాత్ జాగ్రత్త!

రచన:
బాచిరాజు సత్యనారాయణ రావు,
(బా. స.రా)

## కవిత్వం రాస్తా-రాస్తుంటా!



చూపులు చీల్చినా,
మాటలు మండినా,
విషము చిమ్మినా
కలాన్ని వదలనూ వదలనూ!

ఆంక్షలు విధించినా,
ఆటంకాలు సృష్టించినా,
అభ్యంతరాలు వ్యక్తపరచినా
కాగితాన్ని వీడనూ వీడనూ!

మట్టిలో కప్పినా,
గాలిలో కలిపినా,
గుంతలో పడేసినా
రాయటాన్ని ఆపనూ ఆపనూ!

బురదలో నెట్టినా,
బూడిదలో కుక్కినా,
బాధలలో ముంచినా
సువాసనలు చల్లుతా చల్లుతా!

చేతితో చరచినా,
కాలితో తన్నినా,
కర్రతో కొట్టినా
కవితాజ్యోతులు వెలిగిస్తా వెలిగిస్తా!

బరువు మోపినా,
పరువు తీసినా,
కరువు వచ్చినా
సాహిత్యరాగాలు తీస్తా-తీస్తా!

గుండె గాయాలపాలైనా,
హృది తరగిపోయిన,
మది మదనపడ్డా
కవనం సాగిస్తా కొనసాగిస్తా!

ఊపిరి ఆగేదాకా,
కాయం కూలేదాకా,
ప్రాణం పోయేదాకా
కవిత్వం రాస్తా రాస్తుంటా!

కవనం
నా ధ్యేయం,
నా మార్గం,
నా భాగ్యం.

కవిత్వం
నా ప్రాణం,
నా మానం,
నా జీవనం!

గుండ్లపల్లి రాజేంద్రప్రసాద్, భాగ్యనగరం

## ఆధునిక తెలుగు సాహిత్యం లో నడక అంశంపై 117 నానీల పుస్తకాలు రచించిన నడకకవి నల్లా నరసింహామూర్తిని ప్రశంసించిన 'కళా రత్న' బోయి హైమావతి



అమలాపురం సెప్టెంబర్ 25 : ఆధునిక తెలుగు సాహిత్యంలో తనదైన శైలిలో సమాజ ఆరోగ్య పరిరక్షణలో భాగంగా 2001 సంవత్సరంలో ఆచార్య ఎన్.గోపి రూపొందించిన నానీల ప్రక్రియను స్వీకరించి నడక అంశంపై నేటి వరకు 117 నానీల పుస్తకాల రచించి నడక ఉద్యమంలో నడక. వ్యాప్తికి తాను రచించిన పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేస్తున్న డాక్టర్ నల్లా నరసింహామూర్తి సాహిత్య సేవలను మహాకవి బోయి భీమన్న సాహితీ ట్రస్ట్ చైర్ పర్సన్ ప్రముఖ రచయిత్రి" కళారత్న" బోయి హైమావతి హైదరాబాద్ అభినందించారు. సుమారు మూడు దశాబ్దాలుగా నడక సాహిత్య సృష్టి కర్తగా నడక ఉద్యమంలో తెలుగు సాహిత్య చరిత్రలో ఒక సంచలనం సృష్టించి నడక కవి గా పేరుపొందిన డాక్టర్ నల్లా నరసింహామూర్తి ఆరోగ్య అక్షర సైనికుడిని అభి వందించారు. జన జీవితాల్లో నడక వ్యాయామం తప్పనిసరి చేయాలని సందేశంతో ప్రతి ఒక్కరి ఆరోగ్యానికి రోగాల విముక్తికి నెలకొక ఆయుధం అంటూ అక్షరలయబద్ధం గా నానీలలో అందరి హృదయాలను హత్తుకునే విధంగా కవి తననడక పుస్తకాలలో ఆవిష్కరించారని ఆమె అన్నారు. నడక మానవ శరీర ఆరోగ్యానికి సహజ వ్యాయామం అని నడక జీవన గమనాన్ని సక్రమ మార్గంలో నడిపించడానికి తోడ్పడుతుందని నడక సులభం, ఖర్చులేనిదని సంపూర్ణ ఆరోగ్యాన్ని ఇస్తుందని చక్కటి సందేశం తో 115 పుస్తకాలు రాయటం తెలుగు సాహిత్య చరిత్రలో ఒక విశేషమని ఆమె కవిని అభినందించారు .తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆనాడు యువగళం పాదయాత్రలో నడకతో జనం కన్నీళ్లు కష్టాలు తెలుసుకొని వారికీ నేనున్నానని భరోసా ఇచ్చి వారిని ఓదార్చిఎన్నిక ల్లో ఘన విజయం సాధించిన నడక చైతన్యాన్ని అక్షరూపం చేస్తూ సామాన్యులకు అర్థమయ్యే రీతిలో ఈ పుస్తకాన్ని నానీల ల్లో అద్భుతంగా రచించారని హైమావతి కవిని ప్రశంసించారు.

## రాజరాజేశ్వరీ ప్రార్థింతునమ్మా

సామ్రాజ్యదాయినీ శరణీయవమ్మా
రాజరాజేశ్వరీ ప్రార్థింతునమ్మా
ప్రజలతనబిడ్డలుగ పాలింతువమ్మా
నిజరూపమునుజూపి నెనరునించమ్మా

చెడుపైన విజయమట స్వీయషడ్వర్గము
బడుగుభావనవీటి నురుభయదస్వప్నము
అడుగంటెబ్రహ్మత్వ మాదుకోసతతము
చెడుతలంపును త్రుంచు శ్రీరాజ్యలక్ష్మీ

అమరసంపదలిచ్చు అసురశ్రీలనుద్రుంచు
అమరులైశ్వర్యమ్ము అమ్మలకు నమ్మవు
సమరవిజయమ్మిచ్చు సంకటమ్ములత్రెంచు
మణిద్వీప సామ్రాజ్ఞి మమ్మేలు మమ్మా

ఐశ్వర్యములదాయి ఆదుకోవమ్మా
విశ్వాధినాథులకు వేల్పు వీవంటా
శాశ్వతానందమై సన్నుతింతమ్మా
విశ్వైకనాథునకె భిక్షనిడితంటా

కాతరుడ కర్మముల కట్టేయకమ్మా
నాతనువు నామనము నాప్రాణమంతా
నాతలపు నాపిలుపు నీసేవ కొరకే
చేతనము భవితకై చేయూతనిమ్మా

నీ పురమునే జేరి నీ పూజసేయగ
నీ పాదముద్రతో నెగడ నీయమ్మా
నీ తపమునేజేసి నీ కృపనుబొందగ
నాతాప శాపాలు నాపాపమేలా
పాంచభౌతికమూర్తి పాదముద్రనునించు
అంచరూపమ్ముతో అర్చింతునమ్మా
జ్యోతినై వెలిగింతు జలమునై కడుగుదు
వింజామరై వీతు హ్యొమమై పాడుదు

శివకామినీవిజయ శ్రేష్ఠభూతేశ్వరి
కైవల్యరేఖినీ సర్వసంక్షోభిని
భావాంతరాత్మవై వైభవమ్మీవే
గావవే శంకరుని సేవ గైకొనవే

రచన::శంకర్ జీ డబ్బికార్
ఊరు::ఇబ్రాహీంపట్నం రంగారెడ్డి
చరవాణి::9160297956



## కలికాలం-అంతా కృత్రిమమే




అంతా కృత్రిమమే
సమస్తం కలుషితమే
ఆదినుండి అంతం వరకు
కాలుష్యం నిండిన ప్రపంచమే!

తాగే పాలు మొదలు
తాగే నీరంత కలుషితమే
తినే తిండి మొదలు
పోయేనిద్ర వరకు కృత్రిమమే!

పీల్చే గాలి మొదలుకొని
తేనిపే త్రేపు వరకు
అంతా కృత్రిమమే
ఆరోగ్య ప్రమాదమే!

ప్రకృతిని పాడుచేసి
సృష్టిని విడిచివేసి
స్వలాభపేక్ష కోరిన
మనిషే కృత్రిమమాయే!

విపరీతమైన మందులతో
భూతల్లిని పాడుచేసి
అధిక దిగుబడులకు రైతు
మట్టిని అస్తవ్యస్తం చేస్తుండే!

కలికాలంలో మనిషి
కృత్రిమంతోనే బతికే
తన ఆయుష్షుకి తానే
సమాధి కడుతుండే!

డా:ప్రసాదు యంవివి(సాదు)
కల్లూరు,
ఖమ్మం జిల్లా.

# గుంటపల్లిలో సచివాలయ క్లాప్ మిత్రలకు సత్కారం

### సర్పంచ్ గెడ్డం సుజాత కన్నబాబు ఆధ్వర్యంలో ఘనంగా స్వచ్ఛత హి కార్యక్రమం






**(చట్టం న్యూస్ ప్రతినిధి) పాయకరావుపేట సెప్టెంబర్ 25 :** స్వచ్ఛత హి సేవా 2025 కార్యాక్రమం సందర్భంగా మండలంలోని గుంటపల్లిలో సర్పంచ్ గెడ్డం సుజాత కన్నబాబు సహా కూటమి నాయకులు, గ్రామ పెద్దలు, సచివాలయ సిబ్బంది పలువురు క్లాప్ మిత్రలు నాగేశ్వరావు, గంగ రాజులను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ గెడ్డం సుజాత కన్నబాబు ఆధ్వర్యంలో గ్రామంలో స్వచ్ఛత హి సేవా 2025 కార్యాక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ గెడ్డం సుజాత కన్నబాబు సహా ఎన్డీఏ కూటమి నేతలు, సచివాలయం సిబ్బంది గ్రామ పరిసరాల శుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సునీత,ఉప సర్పంచ్ కరెడ్ల దొరబాబు,జనసేన ఉమ్మడి విశాఖ జిల్లా కార్యదర్శి పల్లి దుర్గారావు,కూటమి నాయకులు సుంకర సూరిబాబు,కక్కల శ్రీను, లింగంపల్లి రాంబాబు, గిలకంశెట్టి రాజారావు, సంక్షేమ సహాయకులు కృపారావు,వీఆర్పి నాగేశ్వరావు సహా గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## నందిగామ వాసవి ఆరోగ్య సేవ ద్వారా నిరుపేద ఆర్యవైశ్య యువకునికి 77,139-00 అందజేతలిపారేపల్లి సాయిబాబు



బ్రెయిన్ క్యాన్సర్ మరియు ఇతర ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ... ఏలూరు 'ఆశ్రమం' హాస్పటల్ నందు ఆపరేషన్లు చేయించుకున్న నందిగామకు చెందిన కొత్త వెంకట కృష్ణ(25) కు అండగా నిలిచిన ఆర్యవైశ్యులు అత్యంత ఆధునిక వైద్య చికిత్స చేయించి తమ కుమారుడిని రక్షించుకుంటామని, చికిత్స నిమిత్తం ఇప్పటికే తమ వద్ద ఉన్న కొద్దిపాటి డబ్బులు అయిపోయాయని, మమ్మల్ని నా బిడ్డను ఆదుకోవాలని తండ్రి జనార్ధన... స్థానిక ఆర్యవైశ్య సంఘం నాయకుడు పారేపల్లి సాయిబాబును వారి బృందాన్ని అర్ధించాడు. నందిగామ ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు పారేపల్లి సాయిబాబు ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా అనేక మంది వర్తక,వాణిజ్య, ఆర్యవైశ్య సంఘీయుల,సంస్థల వితరణ తో ఈరోజు అతి పిన్న వయసు గల వెంకటకృష్ణ కు,అత్యున్నత వైద్య చికిత్స నిమిత్తం, సేకరించిన 77,139-00 రూపాయలను ఆర్యవైశ్య సంఘ ప్రముఖుల సమక్షంలో వెంకటకృష్ణ తండ్రి జనార్ధన, తాత నరసింహారావు తదితర బంధువులకు అందజేశారు వెంకట కృష్ణ ఆరోగ్యం నయం అయి సాధారణ జీవితంలోకి రావాలనే సంకల్పంతో మన ప్రాంతం వారే కాకుండా .... సుదూర ప్రాంతాల వారు చేతనైనంత సహాయం చేశారు

## పాలకుర్తి నియోజకవర్గ రైతుల పంటల రక్షణకు చర్యలు అవసరం...

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని మర్యాదాపూర్వకంగా కలిసిన పాలకుర్తి నియోజక వర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**తొర్రూరు, సెప్టెంబర్ 25 (చట్టం న్యూస్) :** పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు రాష్ట్ర పౌరసరఫరాల, నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారిని హైదరాబాద్‌లోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలో వర్షపాతం ఉన్నప్పటికీ చెక్‌డ్యామ్‌లు నిండకపోవడం వలన రైతులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని, సాగునీటి కొరత కారణంగా పంటలు ఎండిపోతున్నాయని తెలిపారు. రైతుల సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం జనగామ జిల్లా, కొడకండ్ల మండలంలోని హాట్యా తండాలోని కాకతీయ కెనాల్ వద్ద స్లూయిస్ గేట్ (ఒటి) ఏర్పాటు చేసి నీటిని మళ్లించాలని మంత్రి గారిని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కోరారు.. ఈ ఒటి ఏర్పాటుతో పాలకుర్తి నియోజకవర్గంలోని పోచారం, బొమ్మకల్, కర్కాల, చికటాయపాలెం గ్రామాల్లో ఉన్న చెక్‌డ్యామ్‌లు నిండిపోతాయని, ఫలితంగా రైతుల పంటలు రక్షించబడతాయని ఎమ్మెల్యే వివరించారు. చెక్‌డ్యామ్‌లు నిండితే సాగునీరు లభించి, రైతుల ఆర్థిక పరిస్థితి దృఢపడుతుందని వారు అన్నారు. రైతుల సమస్యలను శ్రద్ధగా విన్న మంత్రి శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, ఈ ప్రతిపాదనను సమగ్రంగా పరిశీలించి, త్వరితగతిన తగిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారికి హామీ ఇచ్చారు.

# ఓజీ షోలో విషాదం



### స్పీకర్స్ పడిపోవడంతో వ్యక్తికి గాయాలు

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన 'ఓజీ' సినిమా విడుదల సందర్భంగా భద్రాచలంలోని ఏషియన్ థియేటర్‌లో విషాదం చోటు చేసుకుంది. ఓజీ సినిమా చూసేందుకు వచ్చిన అభిమానుల కోలాహలం కారణంగా థియేటర్‌లోని భారీ సౌండ్ స్పీకర్లు కూలిపోయాయి. ఈ ప్రమాదంలో ఇద్దరు అభిమానులకు తీవ్ర గాయాలు కాగా.. స్థానికులు వెంటనే స్పందించి వారిని ఆసుపత్రికి తరలించారు. ఓజీ సినిమా ప్రీమియర్ షో సందర్భంగా థియేటర్ ఆవరణలో అభిమానులు పెద్ద ఎత్తున కేకలు వేస్తూ, డ్యాన్సులు చేస్తూ హంగామా సృష్టించారు. అయితే ఈ క్రమంలోనే థియేటర్‌లోని గోడకు అమర్చిన భారీ సౌండ్ సిస్టమ్ స్పీకర్లు కిందపడినట్లు సమాచారం. ఇక స్పీకర్లు నేరుగా కింద ఉన్న ఇద్దరు అభిమానులపై పడటంతో వారికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే వారిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. అయితే ప్రమాదానికి అసలు కారణం థియేటర్ యాజమాన్యం నిర్లక్ష్యమే అని అభిమానులు తీవ్ర స్థాయిలో ఆరోపిస్తున్నారు. థియేటర్లో ఉన్న సామర్థ్యం కంటే దాదాపు 1200 మందికి పైగా ప్రేక్షకులను లోపలికి అనుమతించారని అభిమానులు మండిపడుతున్నారు. అభిమానుల ప్రాణాలతో చెలగాటం ఆడిన థియేటర్ యాజమాన్యంపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాగా ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.





# సమంత వాచ్ ధర అంత ఉంటుందా..?



తెలుగు, తమిళ ఇండస్ట్రీలలో తన నటనతో పాటు స్టైలిష్ ఫ్యాషన్ సెన్సేషన్‌గా నిలిచిన అందాల తార సమంత తాజాగా కొత్త లగ్జరీ వాచ్ ధరించి సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయింది. ఇటీవల సమంత సినిమాల కన్నా కూడా బ్రాండ్లని ప్రమోట్ చేస్తూ ఎక్కువగా వార్తలలో నిలుస్తుంది. తాజాగా ఒక లగ్జరీ వాచ్ ను ధరించిన సామ్ అందుకు సంబంధించిన ఫొటోలను షేర్ చేయగా,ఇవి నెటిజన్స్‌ని ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. అయితే సమంత ధరించిన ఆ వాచ్ అందరి దృష్టిని ఆకర్షించగా, అది ఏ కంపెనీది..? దాని ధర ఎంత ? అంటూ గూగుల్ లో ఆరా తీస్తున్నారు . ఈ క్రమంలో సమంత ధరించిన వాచ్ ట్రాపేజ్డ్ ఆకారంలో ఉండే పియాజెట్ 60 జువెలరీ వాచ్ కాగా , దీని రేటు సుమారు రూ.30 లక్షలకు పైగా ఉంటుందని తెలుస్తోంది. ఇది తెలుసుకున్న నెటిజన్లు అవాక్కవుతున్నారు. గతంలోనూ సమంత పలు స్టైలిష్ అండ్ లగ్జరీ వాచెస్ ధరించి అందరి దృష్టిని ఆకర్షించింది. ఆమె ఎక్కువగా బల్గారీ సర్పెంటీ వాచ్ (రూ. 45 లక్షలకు పైగానే) ధరించి కనిపిస్తుంటుంది. మొత్తానికి సమంత ఈ కొత్త వాచ్‌తో హాట్ టాపిక్ అయింది. ఇక సినిమాల విషయానికి వస్తే సమంత ప్రస్తుతం నందిని రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కుతున్న "మా ఇంటి బంగారం" సినిమాలో నటిస్తోంది. అంతేకాదు, రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో రూపొందుతోన్న వెబ్ సిరీస్ "రక్త బ్రహ్మాండ్" లోనూ సమంత తన నటనా ప్రతిభను చాటేందుకు కృషి చేస్తుంది. ఇకపోతే సమంత-రాజ్ జంట ప్రేమ వ్యవహారం ప్రస్తుతం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఇటీవల ముంబై బాంద్రాలోని ఓ జిమ్ నుంచి కలిసి బయటకు రావడం, ఒకే కారులో వెళ్లిపోవడం వంటివి సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. దీంతో ఇద్దరి మధ్య ఏదో నడుస్తుందని, త్వరలోనే వివాహం చేసుకోవడం ఖాయం అని అంటున్నారు. కొన్నాళ్లుగా వీరి రిలేషన్ గురించి అనేక వార్తలు వస్తున్నా కూడా సమంత కాని, రాజ్ కాని స్పందించింది లేదు.

# షారూక్ ఖాన్‌పై పరువునష్టం కేసు



మాజీ నార్కోటిక్స్ ఆఫీసర్ సమీర్ వాంఖడే ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. నెట్‌ఫ్లిక్స్ సిరీస్ ద బాడ్స్ ఆఫ్ బాలీవుడ్‌తో పాటు నటుడు షారూక్ ఖాన్‌పై ఆయన పరువు నష్టం కేసు వేశారు. ఆర్యన్ ఖాన్ డైరెక్ట్ చేసిన వెబ్‌సిరీస్‌లో నార్కోటిక్స్ ఆఫీసర్ పాత్రను తప్పుగా చూపించినట్లు ఆయన ఆరోపించారు. షారూక్‌తో పాటు రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్మెంట్ నుంచి వాంఖడే రెండు కోట్ల నష్టపరిహారాన్ని కోరాడు. తనకు వచ్చే నష్టపరిహారాన్ని టాటా మెమోరియల్ క్యాన్సర్ ఆస్పత్రికి ఇవ్వనున్నట్లు చెప్పారు. ఆ వెబ్ సిరీస్‌లో యాంటీ డ్రగ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలను నెగటివ్ పాత్రలో చూపించినట్లు ఆరోపించారు. ప్రజా వ్యవస్థలపై విశ్వాసం కోల్పోయే రీతిలో ఆ సిరీస్ ఉన్నట్లు పేర్కొన్నారు. ద బాడ్స్ ఆఫ్ బాలీవుడ్ సిరీస్‌లో ఓ క్యారెక్టర్‌ను సమీర్ వాంఖడే ప్రేరణతో తీశారు. బాలీవుడ్ పార్టీ జరుగుతున్న ప్రదేశానికి వచ్చిన ఆ ఆఫీసర్ ఎవరు డ్రగ్స్ తీసుకుంటున్నారో ఆరా తీస్తాడు. సెప్టెంబర్ 18వ తేదీ నుంచి ఆ వెబ్‌సిరీస్ నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. సమీర్ వాంఖడే గౌరవానికి భంగం కలిగించే రీతిలో కావాలనే పాత్రను సృష్టించారని వాంఖడే తన స్టేట్మెంట్‌లో తెలిపారు. సమీర్ వాంఖడే, ఆర్యన్ ఖాన్‌కు చెందిన కేసు ప్రస్తుతం ముంబై హైకోర్టులో ఉందని వాంఖడే వాంగ్మూలం ద్వారా తెలిసింది. 2021, అక్టోబర్ 3వ తేదీన నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో ఆర్యన్ ఖాన్, అయాజ్ మర్చెంట్, మున్మున్ దమేచాను అరెస్టు చేసింది. నిషేధిత డ్రగ్స్‌ను కలిగి ఉన్నట్లు, అమ్ముతున్నట్లు కేసు బుక్ చేశారు. ఓ క్రూయిజ్ షిప్‌ను రెయిడ్ చేసిన తర్వాత ఆ షిప్‌లో డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో 20 మందిని అరెస్టు చేశారు. ఆ కేసు దర్యాప్తును సమీర్ వాంఖడే చూశాడు. ఆర్యన్ ఖాన్25 రోజుల పాటు జైలుశిక్ష అనుభవించాడు. ఆ తర్వాత బెయిల్ దొరికింది. 2022, మే నెలలో ఆర్యన్ ఖాన్‌పై ఉన్న కేసుల్ని కొట్టిపారేశారు. నార్కోటిక్స్ ఆఫీసర్ వాంఖడేను బ్లాక్‌మెయిల్ ఆరోపణల కింద విధుల నుంచి తొలగించారు.

# జయం రవికి మరో షాక్

### ఇంటిని వేలం వేయనున్న బ్యాంకు



తమిళ నటుడు జయం రవి(రవి మోహన్) మరోసారి వార్తల్లోకెక్కాడు. ఇప్పటికే తన భర్య ఆర్తితో విడాకుల వివాదం కోర్టులో నడుస్తుండగా.. తాజాగా అతడి ఇల్లు వివాదంలో చిక్కుకుంది. చెన్నైలోని ఇంజంబక్కంలో ఉన్న ఆయన ఇంటిని వేలం వేయడానికి బ్యాంకు అధికారులు సిద్ధమయ్యారు. ఈ ఇంటికి సంబంధించి జయం రవి తీసుకున్న రుణాలను తిరిగి చెల్లించకపోవడంతో ప్రైవేటు బ్యాంక్ అధికారులు ఆయన ఇంటికి వేలం నోటీసులను అంటించారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వార్త కోలీవుడ్ మీడియాలో వైరల్‌గా మారింది. వివరాల్లోకి వెళితే.. జయం రవి తన ఇంటి కోసం ఒక ప్రైవేటు బ్యాంక్ నుంచి పెద్ద మొత్తంలో గృహ రుణం తీసుకున్నట్లు సమాచారం. ఈ రుణానికి సంబంధించిన నెలవారీ ఈఎంఐలను ఆయన చెల్లించకపోవడంతో వడ్డీతో కలిపి సుమారు రూ.7.60 కోట్లకు పైగా బకాయిలు పేరుకుపోయినట్లు బ్యాంకు జారీ చేసిన నోటీసులో స్పష్టంగా పేర్కొన్నారు. అయితే ఈ రుణం చెల్లించమని బ్యాంక్ యాజమాన్యం గతంలో పలుమార్లు జయం రవికి నోటీసులు పంపించింది. కానీ వాటికి జయం రవి స్పందించకపోవడంతో సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఆస్తులు అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ కింద ఈ ఇంటిని వేలం వేసి తమ బకాయిలను వసూలు చేసుకోవడానికి బ్యాంక్ అధికారులు నోటీసులు జారీ చేసినట్లు తెలుస్తుంది.

# వడ చెన్నై 2పై క్లారిటీ ఇచ్చిన ధనుష్



ధనుష్-వెట్రిమారన్ కాంబినేషన్ అంటే వెంటనే గుర్తొచ్చే సినిమా వడ చెన్నై. గ్యాంగ్ స్టర్ డ్రామా నేపథ్యంలో 2018లో తెరకెక్కిన ఈ చిత్రం బాక్సాఫీస్‌ను షేక్ చేసింది. ఈ ఇద్దరు మరోసారి సీక్వెల్ ప్రాజెక్ట్ వడ చెన్నై 2 తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారని ఇప్పటికే వార్తలు రౌండప్ చేస్తున్నాయి. శింబుతో చేయబోతున్న సినిమా త్వరలోనే మొదలవుతుందని.. ఈ మూవీ పూర్తవగానే వడ చెన్నై 2ను సెట్స్‌పైకి తీసుకెళ్లనున్నట్టు వెట్రిమారన్ క్లారిటీ కూడా గతంలో ఇచ్చాడు. తాజాగా ధనుష్ అధికారికంగా వడ చెన్నై 2 సినిమా గురించి ప్రకటించి అభిమానుల్లో నెలకొన్న డైలమాకు చెక్ పెట్టాడు. ప్రస్తుతం ఇడ్లీ కడై ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్నాడు ధనుష్. ప్రమోషనల్ ఈవెంట్‌లో సీక్వెల్ గురించి ధనుష్ మాట్లాడుతూ.. వడ చెన్నై 2 షూటింగ్ 2026లో మొదలవుతుంది. ఈ మూవీని 2027లో థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నామని చెప్పాడు. చాలా కాలంగా ఎదురుచూస్తున్న వడ చెన్నై 2పై తమ ఫేవరేట్ స్టార్ యాక్టర్ నుంచే స్పష్టత ఇవ్వడంతో అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. వడ చెన్నై ఫస్ట్ పార్టులో ఆండ్రియా, అమీర్, కిశోర్, సముద్రఖని, ఐశ్వర్య రాజేశ్ ఇతర కీలక పాత్రల్లో నటించగా.. జీవీ ప్రకాశ్ కుమార్ మ్యూజిక్ డైరెక్టర్. కాగా మరి సీక్వెల్‌లో ఎవరెవరు సిల్వర్ స్క్రీన్‌పై మెరువబోతున్నారనేది ఆసక్తిగా నెలకొంది.

# ఫైనల్‌కు 12వ సారి భారత్

ఆసియా కప్ 2025లో, భారతీయ జట్టు చాలా మంచి ప్రదర్శన ఇచ్చి ఫైనల్ కి వెళ్ళింది. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో, టీమ్ ఇండియా 5 మ్యాచ్‌లు గెలిచి సూపర్-4 రౌండ్‌లో అధిపత్యం చూపి, సెప్టెంబర్ 28న ఫైనల్ ఆడటానికి సిద్ధంగా ఉంది. ఇది ఇండియా ఆసియా కప్‌లో 12వ ఫైనల్. ఈ టోర్నమెంట్‌లో ఇండియా చాలా బాగా ఆడింది. గ్రూప్ స్టేజ్, సూపర్-4 రౌండ్‌లో టీమ్ ప్రతి మ్యాచ్‌లో తన శక్తి చూపించింది. ఫైనల్‌లో ఇండియాకి పాకిస్థాన్‌తో సమరం ఉండవచ్చు. ఇండియా ఆసియా కప్ చరిత్రలో 11సార్లు ఫైనల్ ఆడింది, అందులో 8సార్లు గెలిచింది. 1984, 1988, 1995, 1999, 2010, 2016, 2018, 2023లో భారత ఛాంపియన్‌గా నిలిచింది. ఈసారి ఇండియా కోసం యువ బ్యాట్స్‌మెన్ అభిషేక్ శర్మ అద్భుతంగా ఆడాడు. 5 ఇన్నింగ్స్‌లలో 248 పరుగులు చేశాడు. టోర్నమెంట్‌లో టాప్ స్కోరర్‌గా ఉన్నాడు. లెఫ్ట్ హ్యాండ్ బ్యాట్స్‌మెన్, రెండు మ్యాచ్‌లలో అర్ధ శతకాలు కొట్టాడు, పాకిస్థాన్‌తో సూపర్-4లో 74 పరుగులు, బంగ్లాదేశ్‌తో 75 పరుగులు చేశాడు. అభిషేక్ దూకుడు బ్యాటింగ్ టీమ్ ఇండియాని ప్రతి మ్యాచ్ లో బలమైన స్థితిలో నిలబెట్టింది. అభిషేక్ రెండు సార్లు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు కూడా గెలిచాడు. భారత్ గెలుపులో చైనామన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ సహకారం కూడా ముఖ్యమైంది. అయన ఈ టోర్నీలో 12 వికెట్లు తీశాడు. బంగ్లాదేశ్‌తో మ్యాచ్‌లో, రెండు బంతులకు రెండు వికెట్లు తీసి, ప్రతిపక్ష జట్టుని డిఫెన్స్‌లో పడేశాడు. అయన బౌలింగ్‌లో ఇండియా టీమ్‌కి చాల సార్లు ముఖ్యమైన విజయాలు అందిచింది. భారత్ ఇప్పుడు సెప్టెంబర్ 26న సూపర్-4లో ఆఖరి మ్యాచ్ శ్రీలంకతో ఆడుతుంది. ఇప్పటికే శ్రీలంక ఫైనల్ రేసు నుంచి తప్పుకుంది. కానీ ఈ మ్యాచ్ ఇండియాకి ఫైనల్ ముందు సన్నాహకంగా ఉపయోగపడనుంది. ఈ పెర్ఫార్మెన్స్‌తో ఇండియా ఫైనల్‌లో టైటిల్‌ని కాపాడుకోడానికి సిద్ధంగా ఉంది. సెప్టెంబరు 28న ఫైనల్‌లో పాకిస్థాన్ లేదా బంగ్లాదేశ్‌తో ఏదో ఒక జట్టుతో ఆడనుంది. బంగ్లాదేశ్ దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో పాకిస్థాన్‌తో తలపడనుంది. ప్రస్తుతానికి, ఆసియా కప్ సూపర్ 4 పట్టికలో పాకిస్తాన్ బంగ్లాదేశ్ కంటే ముందంజలో ఉంది, కానీ రెండు జట్లు 4 పాయింట్లతో ఉన్నాయి. నికర రన్ రేట్ మాత్రం వేరుగా ఉంది. బంగ్లాదేశ్‌ను పాకిస్తాన్ ఓడిస్తే, ఆసియా కప్ 2025లో భారతదేశం %జం% పాకిస్తాన్ మ్యాచ్‌ను చూసే అవకాశం ఉంటుంది. ఈ సంవత్సరం దుబాయ్‌లో నాల్గోసారి మ్యాచ్‌ను చూసే అవకాశం ఉంటుంది . గాయం కారణంగా భారత్‌తో జరిగిన మ్యాచ్‌కు దూరంగా ఉండాల్సి వచ్చినందున, పాకిస్తాన్ కెప్టెన్ లిట్టన్ దాస్ రంగంలోకి దిగుతాడా అనేది కూడా ఆసక్తికరంగా ఉంటుంది. ఈ టోర్నమెంట్‌లో భారతదేశం యొక్క ఫామ్ ప్రశంసనీయం. ఐదు విజయాలతో, భారతదేశం అజేయంగా నిలిచింది. బంగ్లాదేశ్‌ను ఓడించి ఫైనల్‌కు




చేరుకుంది. పాకిస్తాన్ కూడా ఈ సీజన్‌లో భారతదేశం చేతిలో రెండుసార్లు ఓడిపోయింది. అందువల్ల, పాకిస్తాన్ లేదా బంగ్లాదేశ్ ఫైనల్‌కు చేరుకున్నా, భారత జట్టు విజయానికి మంచి అవకాశం ఉందని భావిస్తారు.

## చట్టం స్పోర్ట్స్

# బిగ్ బాష్ లీగ్‌లోకి రవిచంద్రన్ అశ్విన్




భారత క్రికెట్ దిగ్గజం, ప్రపంచంలోని అత్యుత్తమ స్పిన్ బౌలర్లలో ఒకరైన రవిచంద్రన్ అశ్విన్.. ఆస్ట్రేలియాలోని ప్రముఖ బిగ్ బాష్ లీగ్ టీ20 టోర్నమెంట్‌లో ఆడటానికి ఒప్పందం కుదుర్చుకున్నాడు. సిడ్నీ థండర్ జట్టు తమ 15వ బీబీఎల్ సీజన్ కోసం అశ్విన్‌ను తీసుకున్నట్లు అధికారికంగా ప్రకటించింది. దీని ద్వారా బిగ్ బాష్ లీగ్‌లో ఆడుతున్న అత్యంత ప్రసిద్ధ, సీనియర్ భారతీయ ఆటగాడిగా రవిచంద్రన్ అశ్విన్ ఘనత సాధించారు. బిగ్ బాష్ లీగ్‌లో ఆడుతున్న మొదటి భారతీయ ఆటగాడు అశ్విన్ అని విస్తృతంగా ప్రచారం జరుగుతున్నప్పటికీ.. ఆ గౌరవం భారత అండర్-19 జట్టు మాజీ కెప్టెన్ ఉన్ముక్త్ చంద్ కు దక్కుతుంది. ఉన్ముక్త్ చంద్ భారత క్రికెట్ నుంచి పదవీ విరమణ చేసిన తర్వాత, 2021-22 సీజన్‌లో మెల్‌బోర్న్ రెనెగేడ్స్ తరఫున ఆడాడు. ప్రస్తుతం ఉన్ముక్త్ చంద్ అమెరికా కోసం క్రికెట్ ఆడుతున్నాడు. బీసీసీఐ నిబంధనల ప్రకారం.. ఐపీఎల్‌తో సహా భారత క్రికెట్‌లోని అన్ని ఫార్మాట్ల నుంచి పదవీ విరమణ చేసిన ఆటగాళ్లు మాత్రమే విదేశీ టీ20 లీగ్‌లలో పాల్గొనడానికి అర్హులు. ఈ విధంగా చూస్తే, భారత క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తర్వాత బిగ్ బాష్ లీగ్‌లో చేరిన రెండో భారతీయ ఆటగాడు, అత్యంత ప్రముఖ ఆటగాడు రవిచంద్రన్ అశ్విన్. రవిచంద్రన్ అశ్విన్ గతేడాది డిసెంబర్‌లో అంతర్జాతీయ క్రికెట్ నుంచి, గత నెలలో ఐపీఎల్ టోర్నమెంట్ నుంచి తన రిటైర్మెంట్‌ను ప్రకటించారు. ఈ రిటైర్మెంట్ నిర్ణయమే అతనికి విదేశీ లీగ్‌లలో ఆడేందుకు మార్గం సుగమం చేసింది. 38 ఏళ్ల అశ్విన్ తన 221 మ్యాచ్‌ల ఐపీఎల్ కెరీర్‌లో చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్‌తో సహా ఐదు జట్ల తరఫున ఆడి 187 వికెట్లు తీశారు. అంతర్జాతీయ స్థాయిలో 287 మ్యాచ్‌లలో 765 వికెట్లు పడగొట్టి, టెస్ట్ క్రికెట్‌లో 537 వికెట్లతో ప్రపంచంలో 7వ ప్రముఖ బౌలర్‌గా నిలిచారు. ఈ కొత్త ఒప్పందం గురించి రవిచంద్రన్ అశ్విన్ మాట్లాడుతూ.. "సిడ్నీ థండర్ జట్టు నన్ను ఎలా ఉపయోగించుకోబోతున్నారనే విషయంలో చాలా స్పష్టంగా ఉన్నారు. నన్ను ఆడించే విషయంలో వారికి ధైర్యం కూడా ఉంది. ఆ జట్టు నాయకులతో నేను జరిపిన సంభాషణలు చాలా బాగున్నాయి. డేవిడ్ వార్నర్ ఆడే విధానం నాకు చాలా ఇష్టం, మన కెప్టెన్ కూడా మనలాగే ఆలోచించడం ఎల్లప్పుడూ మంచి విషయం. థండర్ అభిమానుల కోసం నా అత్యుత్తమ ఆటను ప్రదర్శించడానికి నేను ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను" అని చెప్పారు. సిడ్నీ థండర్ జనరల్ మేనేజర్ ట్రెంట్ కోప్లాండ్ మాట్లాడుతూ, "అశ్విన్ సిడ్నీ థండర్ జట్టును ఎంచుకోవడం నాకు చాలా గర్వంగా ఉంది. అతని ఉత్సాహం, విజయం సాధించాలనే కోరిక మమ్మల్ని ఆకర్షించాయి. టోర్నమెంట్ మధ్యలో అతని ప్రపంచ స్థాయి బౌలింగ్ జట్టుకు కొత్త ఉత్తేజాన్ని ఇస్తుంది. ఒక నాయకుడిగా, మార్గదర్శకుడిగా యువ ఆటగాళ్లకు అతని అనుభవం వెలకట్టలేనిది. పశ్చిమ సిడ్నీలో వేగంగా పెరుగుతున్న భారతీయ సమాజంతో అశ్విన్ అనుబంధం మాకు కొత్త అభిమానులను సృష్టిస్తుంది" అని అన్నారు. అశ్విన్ సిడ్నీ థండర్ జట్టులో డేవిడ్ వార్నర్, లాకీ ఫెర్గూసన్, సామ్ బిల్లింగ్స్, పాకిస్తాన్ ఆటగాడు షదాబ్ ఖాన్ వంటి స్టార్ ఆటగాళ్లతో కలిసి ఆడనున్నారు.

**సిడ్నీ థండర్ స్క్వాడ్:**

వెస్ అగర్, టామ్ ఆండ్రూస్, రవిచంద్రన్ అశ్విన్ (భారత్), కామెరూన్ బాన్‌క్రాఫ్ట్, సామ్ బిల్లింగ్స్ (ఇంగ్లాండ్), ఓలి డేవిస్, లాకీ ఫెర్గూసన్ (న్యూజిలాండ్), మాథ్యూ గిల్క్స్, క్రిస్ గ్రీన్, ర్యాన్ హాడ్లీ, షదాబ్ ఖాన్ (పాకిస్తాన్), సామ్ కోన్‌స్టాస్, నాథన్ మెక్‌ఆండ్రూ, బ్లేక్ నికితారాస్, డేనియల్ సామ్స్, తన్వీర్ సంఘా, డేవిడ్ వార్నర్.

# ఆస్ట్రేలియా-ఏ జట్టుతో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్

## కెప్టెన్‌గా స్టార్ క్రికెటర్ శ్రేయస్ అయ్యర్ ఎంపిక

ఆస్ట్రేలియా-ఏ జట్టుతో జరగనున్న మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ కోసం ఇండియా-ఏ జట్టును బీసీసీఐ ప్రకటించింది. స్టార్ క్రికెటర్ శ్రేయస్ అయ్యర్‌ను ఈ సిరీస్‌కు కెప్టెన్‌గా నియమిస్తున్నట్టు బీసీసీఐ వెల్లడించింది. శ్రేయస్ అయ్యర్ ఇండియా-ఏ జట్టుకు నాయకత్వం వహించనున్నారు. అంతకుముందు, ఆస్ట్రేలియా '%ూా%'తో జరిగిన అనధికారిక టెస్ట్ సిరీస్‌లో కూడా శ్రేయస్ అయ్యర్ ఇండియా-ఏ కెప్టెన్‌గా వ్యవహరించారు. అయితే, రెండో టెస్ట్ మ్యాచ్ ప్రారంభానికి కొద్ది సమయం ముందు ఆయన ఆకస్మికంగా కెప్టెన్సీని వదులుకుని జట్టు నుంచి విడుదల కావడం చర్చనీయాంశమైంది. రెండో అనధికారిక టెస్ట్ మ్యాచ్‌కు ముందు శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీని వదులుకోవడానికి ప్రధాన కారణం వెన్ను నొప్పి. గతంలో శస్త్రచికిత్స చేయించుకున్న శ్రేయస్ అయ్యర్.. మళ్లీ వెన్నులో కొద్దిగా పట్టేసినట్టు , బిగుసుకుపోయినట్టు అనిపిస్తున్నట్లు తెలిపారు. ఈ కారణంగానే ఆయన రెడ్ బాల్ క్రికెట్ నుంచి ఆరు నెలలు విరామం తీసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ విషయాన్ని ఆయన బీసీసీఐకి కూడా తెలియజేశారు. ఆరోగ్య సమస్య ఉన్నప్పటికీ.. ఇప్పుడు వన్డే సిరీస్‌కు సారథిగా బాధ్యతలు చేపట్టడం గమనార్హం.

మొదటి వన్డేకు ఇండియా '%ూా%' జట్టు: శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), ప్రభ్‌సిమ్రాన్ సింగ్ (వికెట్ కీపర్), రియాన్ పరాగ్, ఆయుష్ బదోని, సూర్యాంశ్ షెడ్గే, విప్రజ్ నిగమ్, నిశాంత్ సింధు, గుర్జప్‌నీత్ సింగ్, యుద్ధవీర్ సింగ్, రవి బిష్ణోయ్, అభిషేక్ పోరెల్ (వికెట్ కీపర్), ప్రియాంశ్ ఆర్య, సిమర్‌జీత్ సింగ్.



**రెండు, మూడు వన్డేలకు ఇండియా '%ూా%' జట్టు:**

శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), తిలక్ వర్మ (వైస్-కెప్టెన్), అభిషేక్ శర్మ, ప్రభ్‌సిమ్రాన్ సింగ్ (వికెట్ కీపర్), రియాన్ పరాగ్, ఆయుష్ బదోని, సూర్యాంశ్ షెడ్గే, విప్రజ్ నిగమ్, నిశాంత్ సింధు, గుర్జప్‌నీత్ సింగ్, యుద్ధవీర్ సింగ్, రవి బిష్ణోయ్, అభిషేక్ పోరెల్ (వికెట్ కీపర్), హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్.

**ఇరానీ కప్ కోసం 'రెస్ట్ ఆఫ్ ఇండియా' జట్టు:**

రజత్ పాటిదార్ (కెప్టెన్), అభిమన్యు ఈశ్వరన్, ఆర్యన్ జుయల్ (వికెట్ కీపర్), రుతురాజ్ గైక్వాడ్ (వైస్-కెప్టెన్), యశ్ ధుల్, షేక్ రషీద్, ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), తనుష్ కోటియన్, మానవ్ సుతార్, గుర్నూర్ బ్రార్, ఖలీల్ అహ్మద్, ఆకాష్ దీప్, అన్షుల్ కంబోజ్, సారన్ష్ జైన్.

# టీమ్ సెలక్షన్‌పై మళ్లీ మొదలైన రగడ

ఆసియా కప్ 2025 సూపర్-4 మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్ భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్?కు చాలా నిరాశను మిగిల్చింది. ఈ మ్యాచ్‌లో బ్యాటింగ్‌లో విఫలం అవ్వడమే కాక, యంగ్ ఓపెనర్ అభిషేక్ శర్మ రనౌట్‌కు కూడా సూర్యకుమార్ మిస్‌కమ్యూనికేషన్ కారణమైంది. ఇక అవుట్ విషయంలో ఎడ్జ్ తగిలినా కూడా వెళ్లకపోవడంపై అభిమానులు, మాజీ క్రికెటర్లు తీవ్రంగా మండిపడ్డారు. సూర్యకుమార్ యాదవ్ ప్రదర్శన, అతని ప్రవర్తనపై ఆగ్రహించిన అభిమానులు, జట్టులోకి మళ్లీ శ్రేయస్ అయ్యర్‌ను తీసుకోవాలని సోషల్ మీడియా వేదికగా డిమాండ్ చేస్తున్నారు. 12వ ఓవర్ తొలి బంతిని సూర్యకుమార్ బ్యాక్‌వర్డ్ పాయింట్‌లో కట్ చేయగా, అద్భుతమైన ఫామ్‌లో ఉన్న అభిషేక్ శర్మ (75 పరుగులు, 37 బంతుల్లో) సింగిల్ కోసం క్రీజు వదిలి ముందుకు వచ్చాడు. కానీ సూర్యకుమార్ అతడిని వెనక్కి పంపాడు. ఈలోగా ఫీల్డర్ విసిరిన త్రోను ముస్తాఫిజుర్ అందుకొని బెయిల్స్‌ను ఎగరగొట్టాడు. దీంతో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడిన అభిషేక్ శర్మ, దురదృష్టవశాత్తూ రనౌట్ అయ్యాడు. ఈ మిస్‌కమ్యూనికేషన్‌కు సూర్యకుమార్ యాదవ్ కారణం కావడంతో అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అభిషేక్ రనౌట్ అయిన అదే ఓవర్ చివరి బంతికి ముస్తాఫిజుర్ వేసిన బంతిని సూర్యకుమార్ ఫ్లిక్ చేయడానికి ప్రయత్నించగా, బంతి అతని బ్యాట్‌కు ఎడ్జ్ తగిలి కీపర్ చేతుల్లో పడింది. అయితే, బంగ్లాదేశ్ ఆటగాళ్లు గట్టిగా అప్పీల్ చేసినా అంపైర్ స్పందించలేదు. దీంతో వారు రివ్యూ తీసుకున్నారు. రీప్లేలలో స్పష్టంగా కనిపించడంతో సూర్యకుమార్ అవుట్ అని తేలింది. అయితే, బ్యాట్‌కు గట్టిగా బంతి తగిలిన విషయం తెలుసున్నప్పటికీ, సూర్యకుమార్ క్రీజులోనే ఉండిపోవడం, థర్డ్ అంపైర్ నిర్ణయం కోసం ఎదురుచూడటంపై ఫ్యాన్స్ తీవ్ర విమర్శలు చేశారు. "ఎడ్జ్ ఇంత స్పష్టంగా, బలంగా తగిలినా, ఏ క్రీడాకారుడైనా మైదానం నుంచి



వెళ్లిపోయేవాడు. కానీ సూర్యకుమార్ యాదవ్ సిగ్గు లేకుండా క్రీజులోనే నిలబడ్డాడు" అంటూ కొంతమంది ఫ్యాన్స్ మండిపడ్డారు. దీనిని జెంటిల్‌మ్యాన్ గేమ్‌కు విరుద్ధంగా, అన్‌స్పోర్ట్స్ మ్యాన్ లైక్ కండక్ట్ అని కూడా ఫ్యాన్స్ అభివర్ణించారు. ఈ టోర్నమెంట్‌లో సూర్యకుమార్ ఫామ్ (7లి, 47లి, 0, 5) బాగోలేదు. కేవలం 11 బంతుల్లో 5 పరుగులు మాత్రమే చేసి అవుటయ్యాడు. ఈ దారుణమైన ప్రదర్శనతో ఫ్యాన్స్ సూర్య స్థానంలో వేరొకరిని తీసుకోవాలని గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. ఓ అభిమాని సోషల్ మీడియాలో.. "బీసీసీఐకి నా విన్నపం ఏంటంటే.. శ్రేయస్ అయ్యర్‌ను టీ20 ఫార్మాట్‌లో తిరిగి తీసుకురావాలి. సూర్యకుమార్ యాదవ్‌కు విశ్రాంతి ఇవ్వాలి. అతడు కేవలం కెప్టెన్ పదవిని భర్తీ చేయడానికి మాత్రమే ఉన్నాడు. గత 10 టీ20ల్లో అతని యావరేజ్ 17 కన్నా తక్కువ ఉంది. సీటు ఫిక్స్ అయితే ఇలాగే ఉంటుంది" అని కామెంట్ చేశాడు. శ్రేయస్ అయ్యర్‌ను జట్టులోకి తీసుకోవాలని, ముఖ్యంగా మిడిల్ ఆర్డర్‌లో అతడు చాలా మంచి ఆటగాడని అభిమానులు తమ అభిప్రాయాన్ని బలంగా వినిపిస్తున్నారు.

..............

# అభిషేక్ సిక్సర్ల రికార్డు..

సూపర్ ఫామ్ లో ఉన్న భారత విధ్వంసక ఓపెనర్ అభిషేక్ శర్మ తన ఖాతాలో మరో అరుదైన రికార్డును వేసుకున్నాడు. బుధవారం దుబాయ్ వేదికగా బంగ్లాదేశ్ తో జరిగిన మ్యాచ్ లో అద్భుతమైన అర్ధ సెంచరీ (37 బంతుల్లో 75, 6 ఫోర్లు, 5 సిక్సర్లు)తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. ఈ క్రమంలో అసియాకప్ ఒక ఎడిషన్ లో అత్యధిక సిక్సర్లు బాదిన ప్లేయర్ గా కొత్త రికార్డును నెలకొల్పాడు. కేవలం 5 మ్యాచ్ ల్లోనే తను ఈ ఘనత సాధించడం విశేషం. గతంలో ఈ రికార్డు శ్రీలంకకు చెందిన ఓపెనర్ సనత్ జయసూర్య పేరిట ఉంది. 2008 ఎడిషన్ లో తను 14 సిక్సర్లు బాదడం విశేషం. అప్పుడు ఈ టోర్నీ వన్డే ఫార్మాట్ లో జరిగింది. టోర్నీ ఇప్పటివరకు 16 సిక్సర్లు బాదిన అభిషేక్.. బంగ్లాపై మ్యాచ్ లో ఐదు సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. తన జోరుతో మైదానంలోని ప్రత్యర్థి బౌలర్లు చేష్టలుడిగి చూస్తూ ఉండి పోయారు.



భారీ సిక్సర్లతో తన జోరును కొనసాగిస్తూ, కేవలం 25 బంతుల్లో ఫిఫ్టీ పూర్తి చేసుకున్న అభిషేక్.. సెంచరీ సాధిస్తాడని అభిమానులు ఆశించారు. గత మ్యాచ్ లో కూడా 70ం స్కోరు చేసిన అభిషేక్.. ఈసారి కూడా ఫ్యాన్స్ ను నిరాశపరుస్తూ మళ్లీ 70ం స్కోరుపైనే ఔటయ్యాడు. అయితే ఈసారి రనౌట్ రూపంలో తను ఔటవడం అభిమానులను షాక్ కు గురిచేసింది. ఇక సూపర్-4లో శ్రీలంకతో చివరి లీగ్ మ్యాచ్ తోపాటు ఫైనల్ (అర్హత సాధించడం దాదాపు ఖాయమే) మ్యాచ్ ఉండటంతో తన సిక్సర్ల సంఖ్యను మరింత పెంచుకోవాలని శర్మ అభిమానులు కోరుకుంటున్నారు. ఈనెల 26న లంకతో, ఫైనల్ మ్యాచ్ ఈనెల 28న జరుగుతుంది. ఇక ఈ మ్యాచ్ లో గెలిస్తే ఫైనల్ బెర్తు సాధిస్తుందన్న అంచనాతో బరిలోకి దిగిన భారత్.. టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసి, భారీ స్కోరు సాధించింది. నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 168 పరుగులు చేసింది. నిజానికి ఇన్నింగ్స్ ఆరంభంలో అభిషేక్ చేసిన విధ్వంసంతో ఇండియా భారీ స్కోరు సాధిస్తుందని భావించినా, మిడిలార్డర్ విఫలం కావడంతో అనుకున్నదానికంటే చాలా తక్కువ స్కోరుకే పరిమితం అవ్వాల్సి వచ్చింది. స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా (29 బంతుల్లో 38, 4 ఫోర్లు, ఒక సిక్సర్)తో సమయోచిత బ్యాటింగ్ తో జట్టుకు మంచి స్కోరును అందించే ప్రయత్నం చేశాడు. మరో ఓపెనర్ శుభమాన్ గిల్ (29) కూడా వేగంగా ఆడే ప్రయత్నం చేశాడు. ఇక బౌలర్లలో రిషాద్ హుస్సేన్ రెండు వికెట్లతో రాణించాడు. ముస్తాఫిజుర్ రహ్మాన్ టీ20ల్లో 150 వికెట్ల మైలురాయిని చేరుకున్నాడు. దీంతో ఈ ఘనత సాధించిన తొలి బంగ్లా దేశీప్లేయర్ గా తను రికార్డులకెక్కాడు.

Edited, Published and Owned by Baddala LaKshmi Narayana, and Printed at BADDAL Publications, #B.No.28/07, R.G.K. Apartments, Bellary Road, Kurnool - 518 003. A.P.
Editor Baddala Lakshmi Narayana, Redg. No. APTEL/2011/40367. chattamnews@gmail.com. baddalpublications@gmail.com. Cell: 916000 3999 / 4999 / 5999